News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :103 | ఖమ్మం | గురువారం, మే 28, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## రక్షణ రంగంలో కీలక ముందడుగు

- స్టెల్త్ ఫైటర్ జెట్ ప్రాజెక్టు రేసులో 3 ప్రైవేట్ దిగ్గజాలు!
- 2027 మార్చి నాటికి కాంట్రాక్ట్ ఖరారు
- మొదటి ప్రోటోటైప్ విమానం 2028 నుంచి 2032 మధ్య తొలిసారి గాల్లోకి ఎగిరే అవకాశం

# తుమ్మిడిహట్టిపై చర్చించేందుకు సిద్ధం

- మహారాష్ట్ర సీఎంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ
- తుమ్మిడిహట్టిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్న రేవంత్ రెడ్డి
- చర్చల కోసం సమయమివ్వాలని లేఖలో విజ్ఞప్తి
- ఎఫ్ఆర్ఎల్ పెరిగినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువ ఉంటుందని వెల్లడి
- తుమ్మిడిహట్టి బ్యారేజీపై మహారాష్ట్ర సీఎంకు రేవంత్‌రెడ్డి లేఖ
- తుమ్మిడిహట్టిపై మహారాష్ట్రతో చర్చించేందుకు సిద్ధమని సీఎం లేఖ
- తెలంగాణ ప్రతినిధులకు మహారాష్ట్ర సమయం ఇవ్వాలని కోరిన సీఎం



హైదరాబాద్

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ అంశంపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆ లేఖలో పేర్కొన్నారు. చర్చల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులకు సమయం ఇవ్వాలని, సమావేశానికి తేదీని ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో అంగీకరించిందని గుర్తు చేశారు. కానీ దీంతో ఉత్తర తెలంగాణ నీటి అవసరాలు తీరవని పేర్కొన్నారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితేనే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీళ్లు వస్తాయని తెలిపారు. ఎఫ్ఆర్ఎల్ పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగానే ఉంటుందని పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తు, నిర్మాణంపై మహారాష్ట్రతో చర్చించేందుకు తెలంగాణ వివరాలు 2లో..

## లాజిస్టిక్స్‌లో తెలంగాణ జోరు

- రేవంత్ సర్కార్ చర్యలకు కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు..
- జాతీయ లాజిస్టిక్స్ ర్యాంకింగ్స్ 2025లో తెలంగాణ రాష్ట్రం 'హై పెర్ఫార్మర్'గా నిలిచి మరో కీలక మైలురాయి
- గతంలో అచీవర్ కేటగిరీలో ఉన్న తెలంగాణ.. ఈసారి మరింత మెరుగైన స్థాయికి చేరుకోవడం విశేషం.
- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన లాజిస్టిక్స్-2025 నివేదికలో రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధి, పారిశ్రామిక ప్రోత్సాహకాలు, లాజిస్టిక్స్ రంగంలో తీసుకున్న చర్యలను ప్రత్యేకం



## ప్రధాని మోదీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

- ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారి
- తమిళనాడుకు మౌలిక, సంక్షేమ పథకాలకు, ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి
- 'సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్' (సీఏబీఎస్) ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

## 'ఈ స్కామ్‌పై విచారణకు సిట్ ఏర్పాటు చేయాలి'

- సీబీఎస్ఈ (ఓఎస్ఎం) వివాదంపై రాహుల్ గాంధీ ఫైర్
- ఇటీవలే రిలీజైన సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్షా ఫలితాలు
- కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) పద్ధతిపై తీవ్ర ఆందోళనలు
- ఈ విధానం కారణంగా తమ ఆన్సర్ షీట్లు తారుమారయ్యాయన్న కొందరు స్టూడెంట్స్



## తెలంగాణలో అకాల వర్షాలు

- తడిసి ముద్దైన ధాన్యం
- రైతును నిండా ముంచిన అకాల వర్షం
- పలు కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యం బస్తాలు
- ఆరబెట్టిన పంట ఆగమవడంతో లబోదిబోమంటున్న రైతులు
- చేతికొచ్చిన పంట చేజారడంతో కన్నీరుమున్నీరైన అన్నదాత





## అసోంలో 'ఉమ్మడి పౌర స్మృతి' బిల్లుకు ఆమోదం

- గిరిజనులకు మాత్రం మినహాయింపు
- అసోంలో యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ) బిల్లుకు ఆమోదం
- ఇది ఓ రాజకీయ అజెండా అని కాంగ్రెస్ విమర్శ

## ఇందిరమ్మ జీవిత బీమా పథకం కోసం
# ఇంటింటి సర్వే

- ఘనంగా 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' ముగింపు వేడుకలు
- మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో ఆదేశాలు
- జూన్ 2 నుంచి రూ.5 లక్షలతో జీవితా బీమా పథకం ప్రవేశపెడుతున్నట్లు ప్రకటన



హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలుకు ఇంటింటి సర్వే చేయాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సంబంధించిన సమగ్ర సమాచారం సేకరించాలని ఉపసంఘం సూచించింది. అర్హుల ఎంపిక కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపింది. పథకం ప్రయోజనాల సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపింది. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన లోగో రూపొందించాలని నిర్ణయించింది. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికీ ఈ లోగోతో స్టిక్కర్లను అతికించాలని సూచించింది. ఈ నేపథ్యంలో అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే వివరాలు 2లో..

## గురువారం సిద్ధరామయ్య రాజీనామా!

- మే30న కర్ణాటక కొత్త సీఎం ప్రమాణ స్వీకారం?
- గురువారం గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన సిద్ధరామయ్య
- రాజీనామా చేసేందుకేనా?



## సరిహద్దులకు 15 కి.మీ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చేయాలి

- ఈ అంశంలో జీరో టోలరెన్స్ విధానాన్ని అమలు చేయాలన్న అమిత్ షా
- సరిహద్దు జిల్లాల కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం
- పెద్ద పెద్ద వ్యాపార సంస్థలను తనిఖీ చేసి, వాటికి అందుతున్న నిధుల మూలాలను పరిశీలించాలి



# లాజిస్టిక్స్‌లో తెలంగాణ జోరు..



**హైదరాబాద్:** లాజిస్టిక్స్ రంగంలో తెలంగాణ మరో కీలక మైలురాయిని చేరుకుంది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జాతీయ లాజిస్టిక్స్ ర్యాంకింగ్స్‌లో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించి హై పెర్ఫార్మర్‌గా నిలిచింది. గతంలో అచీవర్ కేటగిరీలో ఉన్న తెలంగాణ, ఈసారి మరింత మెరుగైన స్థాయికి చేరుకోవడం విశేషంగా మారింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన లీడ్స్-2025 నివేదికలో తెలంగాణ పనితీరును ప్రత్యేకంగా ప్రశంసించింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి, పారిశ్రామిక ప్రోత్సాహకాలు, వేగవంతమైన నిర్ణయాలే ఈ ఫలితానికి కారణమని అధికారులు భావిస్తున్నారు.

దేశంలోని పలు రాష్ట్రాల మధ్య పోటీలో తెలంగాణ తన ప్రత్యేకతను చాటుకుంది. హర్యానా, ఛత్తీస్‌గఢ్, బిహార్ వంటి రాష్ట్రాలతో సమానంగా నిలవడంతో పాటు మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల కంటే మెరుగైన ప్రదర్శన కనబరిచినట్లు నివేదిక వెల్లడించింది. ప్రత్యేకంగా జలమార్గాల వినియోగంపై తెలంగాణ చూపుతున్న దృష్టిని కేంద్రం ప్రశంసించింది. గోదావరి, కృష్ణా, భీమా, మంజీరా, తుంగభద్ర వంటి జాతీయ జలమార్గాలను సరకు రవాణాకు ఉపయోగించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నివేదికలో ప్రస్తావించారు. పారిశ్రామిక పార్కుల్లో కనీసం ఐదు ఎకరాలను లాజిస్టిక్స్ మౌలిక వసతులకు కేటాయించే విధానాన్ని కూడా కేంద్రం ప్రశంసించింది. పరిశ్రమల అభివృద్ధితో పాటు రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇది కీలక నిర్ణయంగా గుర్తించింది.

**యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీకి కేంద్రం ప్రశంసలు**

ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చేపడుతున్న చర్యలు కూడా కేంద్ర దృష్టిని ఆకర్షించాయి. స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్ ద్వారా పరిశ్రమలకు అనుసంధానమైన కోర్సులు ప్రారంభించి యువతకు శిక్షణ అందిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. మొదటి ఏడాదిలోనే 500 మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం రాష్ట్ర దూరదృష్టికి నిదర్శనంగా అభివర్ణించింది.

వేర్‌హౌస్ మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్ సేవలకు సంబంధించిన ప్రత్యేక కోర్సులు యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచే దిశగా ముందుకు వెళ్తున్నాయి. ఇక నల్లగొండ జిల్లా చిట్యాలలో రూ.750 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్, మెదక్ జిల్లాలో ప్రతిపాదించిన మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్, నిజామాబాద్‌లో ఐసీడీ ప్రాజెక్ట్ వంటి పలు కార్యక్రమాలు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి మరింత బలం చేకూర్చనున్నాయి.

రవాణా రంగం, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు.. ఇలా అన్ని రంగాల్లో తెలంగాణ వేగంగా ముందుకెళ్తోందని తాజా నివేదిక మరోసారి స్పష్టం చేసింది.

# తెలంగాణలో అకాల వర్షాలు



తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు బీభత్సాన్ని సృష్టించాయి. ఒక్కసారిగా కురిసిన వర్షానికి రైతుల బతుకులు అతలాకుతలం అయ్యాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న, ధాన్యం తడిసి నీటిపాలయ్యింది. కన్న బిడ్డలా కాపాడుకున్న పంట అమ్మకం కోసం నిరీక్షిస్తున్న రైతుకు చివరాఖరికి కన్నీరే మిగిలింది. సిద్దిపేట జిల్లాలో అకాల వర్షం రైతులను తీవ్రంగా నష్టపరిచింది. మిరుదొడ్డి, తొగుట, దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మండలాల్లో అర్ధరాత్రి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. అకాల వర్షం అన్నదాతల గుండెల్లో గుబులు రేపింది. ఆయా మండలాల్లోని ఐకేపీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేలాది క్వింటాళ్ల ధాన్యపు రాశులు వర్షపు నీటిలో తడిసి ముద్దయ్యాయి. తూకం వేసిన ధాన్యపు సంచులు సైతం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా మార్కెట్ యార్డులు, రహదారులపై ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ములుగు మండలం బండతిమ్మాపూర్ లో భారీ వర్షానికి ధాన్యం, పశుసంపద నష్టపోవడంతో రైతులు ఆందోళన చెందారు. నర్సాపూర్ నియోజకవర్గం, పాపన్న పేట మండలంలోని కొనుగోలు కేంద్రాలు జలమయమై చెరువులను తలపించాయి. సంగారెడ్డి జిల్లాలోని పలు కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన వేల ధాన్యపు బస్తాలు తడిసి ముద్దయ్యాయి. సకాలంలో వడ్లు తూకం వేయకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రైతులకు తీవ్ర నష్టం**

అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతుల గుండెల్లో గుబులు పుట్టించింది. చొప్పదండి, రామడుగు, గంగాధర, మానకొండూరు మండలాల్లో వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో నిల్వచేసిన ధాన్యం తడిసిముద్దైంది. నెల రోజులుగా విక్రయానికి ఎదురుచూస్తున్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడంతో కన్నీరు మున్నీరవుతున్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి మార్కెట్లో అమ్మకానికి తెచ్చిన మొక్కజొన్న, ధాన్యం తడిచిపోయింది. వర్షానికి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మకానికి పోసిన మక్కలు, వరి ధాన్యం తడిసి ముద్దయ్యాయి. కుండపోత వర్షం కురవడంతో వరి ధాన్యం కుప్పల్లోకి నీరు చేరి.. కొంత ధాన్యం కొట్టుకుపోగా, మక్కల బస్తాలు సైతం తడిసిపోయాయి. మార్క్ ఫెడ్ ద్వారా నెల రోజుల క్రితం కొనుగోలు కేంద్రం ప్రారంభించగా నేటికీ మక్కలను కొనలేదని అందుకే తమకు ఈ దుస్థితి ఏర్పడిందని రైతులు ఆరోపించారు.

కొనుగోలు కేంద్రాల్లో తడిసిముద్దైన ధాన్యం : కామారెడ్డి జిల్లాలో అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్ద అరబెట్టిన ధాన్యం తడిసి ముద్దైంది. మాచారెడ్డి, కామారెడ్డి, బిక్కనూర్, దోమకొండ, బీబీపేట్ మండలాలతోపాటు రాజంపేట, తాడ్వాయి, రామారెడ్డి, సదాశివ నగర్ మండలాల్లో సైతం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కల్లాలో ఆరబెట్టిన వరి, మొక్కజొన్న, జొన్న పంటలు పూర్తిగా తడిసిపోయాయి. హమాలీల కొరత, అధికారుల అలసత్వంతో కాంటా ఆలస్యం కావడంతోనే ధాన్యం తడిసి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేసి ఉంటే ఇలాంటి నష్టం జరిగేది కాదని వాపోతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి, తెలకపల్లి, తాడూరు, తిమ్మాజిపేట మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దయింది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మార్కెట్‌లో ఆరబెట్టి సంచుల్లో నింపిన మట్నక్కజొన్న, ధాన్యం తడిసిపోయిందని రైతులు లబోదిబోమంటున్నారు. అకాల వర్షాలు పడుతున్న ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ : రెండు మూడు వారాలుగా కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నా ధాన్యం కొనకుండా ఇప్పుడు నష్టాలపాలు చేశారని రైతులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.జ

# పోలీస్ కస్టడీకి బండి భగీరథ్ - ముగిసిన తొలిరోజు విచారణ

పోక్సో కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్?పై నమోదైన పోక్సో (గాజుగా) కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉంది. మంగళవారం బండి భగీరథ్‌ని 3 రోజులపాటు పోలీసు కస్టడీకి మల్కాజిగిరి కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. బుధవారం పోలీసులు భగీరథ్‌ని కస్టడీలోకి తీసుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి పెట్‌బషీరాబాద్ పీఎస్‌కు తరలించారు. అనంతరం మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం తీసుకెళ్లారు.

**ముగిసిన బండి భగీరథ్ విచారణ**

అరణ్య ఫామ్‌హౌస్?లో సీన్ రీకన్‌స్ట్రక్షన్ అనంతరం బండి భగీరథ్‌నుకూకట్‌పల్లి డీసీపీ కార్యాలయానికి తీసుకొచ్చారు. కూకట్‌పల్లి డీసీపీ ఆధ్వర్యంలో తొలిరోజు భగీరథ్‌ను విచారించారు. అనంతరం పేట్‌బషీరాబాద్ పీఎస్‌కు బండి భగీరథ్‌ను తరలించారు. మరో రెండు రోజులు భగీరథ్‌ని విచారించాల్సి ఉంది. 7 రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరినా, కోర్టు కేవలం 3 రోజులపాటు మాత్రమే కస్టడీకి అనుమతి ఇచ్చింది.



**అసలేం జరిగింది :** 2025 జూన్‌లో కామన్ ఫ్రెండ్స్ ద్వారా సదరు మైనర్ బాలికకు బండి భగీరథ్‌తో పరిచయం ఏర్పడిందని, అక్టోబర్, డిసెంబర్ 2025 మధ్య కాలంలో భగీరథ్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, మద్యం సేవించాలని ఒత్తిడి చేశాడని బాధిత మైనర్ బాలిక ఆరోపించింది. మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేశారు. బాలల లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో)తో పాటు, తీవ్రమైన లైంగిక దాడి ఆరోపణల కింద భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని కఠినమైన సెక్షన్లను పోలీసులు ఈ కేసులో చేర్చారు.

**14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ :** మేడ్చల్ మెజిస్ట్రేట్ ఎదుట పోలీసులు బాధితురాలితో పాటు ఆమె తల్లి వాంగ్మూలాలను నమోదు చేశారు. పోలీసులు మరికొన్ని సెక్షన్లు యాడ్ చేశారు. అనంతరం నాటకీయ పరిణామాల మధ్య బండి భగీరథ్?ను పోలీసులు అరెస్టు చేశారు. న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో బండి భగీరథ్ చర్లపల్లి జైలుకు తరలించారు.

**పోలీస్ కస్టడీ**

ఈ కేసులో మరిన్ని కీలక ఆధారాలు, సమాచారాన్ని రాబట్టేందుకు నిందితుడు భగీరథ్?ని మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఇతర వివరాలు ఈ కేసులో దర్యాప్తు చట్ట ప్రకారం జరుగుతోందని, తాము విచారణకు పూర్తిగా సహకరిస్తున్నామని భగీరథ్ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

**ఇన్‌ఫ్లుయెన్సర్లపై కేసులు నమోదు**

సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు కేసులు భగీరథ్‌కు మద్దతుగా, మైనర్ బాలికి ఫోటోలు, వీడియోలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. అలాగే కేసును తప్పుదోవ పట్టించేలా వీడియోలు, ఫోటోలు వైరల్ చేశారనే ఆరోపణలపై సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసులు నమోదు చేశారు.

## ఇందిరమ్మ జీవిత బీమా పథకం కోసం ఇంటింటి సర్వే

-మొదటిపేజీ తరువాయి

సమర్పించాలని కోరింది. మంగళవారం సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉపసంఘం సమావేశం జరిగింది. ఈ మంత్రులు ఉత్తమ్?కుమార్?రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్?బాబు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల వివరాలను ఉపసంఘం సమీక్షించింది. ఈ మేరకు భట్టి మాట్లాడుతూ ఇంటింటి సర్వేతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అమలు చేయాలి. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 90 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అయింది. ఈ కార్యక్రమ ముగింపు వేడుకలను జూన్? 2 నుంచి 12 వరకు ఘనంగా నిర్వహించాలి. రాబోయే రోజుల్లో ప్రజాభాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలి అని చెప్పారు.

సమావేశంలో జూన్ 2 నుంచి 12 వరకు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై మంత్రులు చర్చించారు. రోడ్డు భద్రత, పర్యావరణ వారోత్సవం, మాదవ ద్రవ్యాలపై వ్యతిరేక ప్రచారం, గృహ నిర్మాణం, మహిళ-శిశు రక్షణ, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, అభివృద్ధి కార్యాక్రమాలకు శంకుస్థాపనలు, హరిత ఇంధన ప్రాజెక్టులు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశం చేశారు. ఎలాంటి లోపాలు లేకుండా, అన్నిశాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు.

**జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం**

ప్రతి కుటుంబానికి బీమా రూపంలో భద్రత కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జూన్? 2 నుంచి ప్రవేశ పెట్టనుంది. గతంలో తెలంగాణ ప్రభుత్వ వార్షిక బడ్జెట్?లో కీలక ప్రకటన చేసింది. సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవితా బీమా పథకం ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. సగటు కుటుంబంలో నలుగురు సభ్యులు ఉండటం సహజం. కానీ అందులో ఒక్కరికే జీవిత బీమా పాలసీ ఉంటే దాని క్లెయిమ్? ద్వారా కుటుంబం మొత్తానికి భరోసా లభిస్తుందా? అనేది చాలా మందికి ఉండే సందేహం. అయితే ఎలాంటి సమస్య రాకుండా ఉండేందుకు ఒకటికంటే ఎక్కువ పాలసీలు తీసుకోవచ్చా? తీసుకుంటే వాటి నిర్వహణ ఎలా ఉండాలి అనే విషయంలో నిపుణులు సూచనలు మీ కోసం.

**రెండు పాలసీలు వర్తిస్తాయా?**

వయసు పెరిగే కొద్దీ బాధ్యతలు పెరుగుతాయి. ఒక వ్యక్తికి 30 సంవత్సరాల వయసు ఉన్నప్పుడు పరిమిత హామీ మొత్తంలో కూడిన ఒక జీవిత బీమా పాలసీ సరిపోవచ్చు. అదే వ్యక్తి 50 సంవత్సరాల వయసుకు చేరేసరికి కుటుంబానికి మూలధారం కావచ్చు. సాధారణంగా చిన్న కుటుంబాలలో నలుగురు సభ్యులుంటారు. వీరితో పాటు సీనియర్? సిటిజన్లు అయిన తల్లిదండ్రులను బాధ్యతలు చూడాలి. అలాంటప్పుడు ఉన్న బీమా పాలసీ అదనపు ఖర్చులకు సరిపోతుందా కుటుంబ ఆర్థిక రక్షణకు, కుటుంబ సభ్యుల అవసరాలు తీర్చేందుకు ఒక పాలసీ సరిపోదనుకుంటే అవసరానికి తగినట్లు సమయానుసారం అదనపు పాలసీలను కొనుగోలు చేయవచ్చా ఒకవేళ కొనుగోలు చేస్తే పాలసీలన్నింటిని ఎలా నిర్వహించాలి? అనే ప్రశ్నలు తలెత్తుతాయి. రెండు లేదా అంతకంటే ఎక్కువ జీవిత బీమా పాలసీలను క్లెయిమ్ చేసుకోవడం సాధ్యమే. ఇది పాలసీదారుడు బీమా అవసరాలు, ఏ ప్లాన్? కొనుగోలు చేశారు అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. అదే విధంగా పాలసీదారులకు ఎంత వరకు బీమా అందించవచ్చు అనే విషయమై బీమా సంస్థలకు కూడా నిర్దిష్ట మార్గదర్శకాలు ఉన్నాయి. పాలసీ కొనుగోలు చేసిన వ్యక్తి ఆదాయం, వయసు, ప్రీమియం చెల్లింపులు సామర్థ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంత మొత్తం హామీగా ఇవ్వచ్చు అనేది బీమా సంస్థలు నిర్ణయిస్తాయి. ఏదేమైన ఒక వ్యక్తి రెండో పాలసీ కొనుగోలు చేయాలనుకుంటే, రెండు పాలసీల గురించి బీమా సంస్థకు సమాచారం ఇవ్వాలి. అంతేకాదు ఈ విధంగా రెండో జీవిత బీమా పాలసీని ఎందుకు ఎంచుకుంటున్నారో పేర్కొనాలి.

## తుమ్మిడిహట్టిపై చర్చించేందుకు సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందంతో సమావేశానికి సమయమివ్వాలని, అనుకూలమైన తేదీని త్వరగా ఖరారు చేయాలని రేవంత్ కోరారు.

**తెలంగాణకు నీళ్లొస్తాయి**

తుమ్మిడిహట్టి ఎత్తుపై మహారాష్ట్రతో చర్చించాల్సిన అవసరం ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి గతంలో 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని గుర్తు చేశారు. 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ వల్ల ఉత్తర తెలంగాణ నీటి అవసరాలు తీరవని తెలిపారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీళ్లొస్తాయని, ఎఫ్ఆర్ఎల్ పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువేనని రేవంత్ లేఖలో పేర్కొన్నారు.

**కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి భేటీ**

కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్ గా భేటీ అయ్యారు. అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రాం కింద తెలంగాణలో టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలుపై చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పలు కీలక అంశాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి బలమైన హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది.

అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రాం అమలుకు సంబంధిత ఒప్పందాన్ని త్వరితగతిన కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదల వేగవంతం తదితర అంశాలపై చర్చించారు. మండలం నుంచి గ్రామ పంచాయతీ రింగ్ నెట్ వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేసేందుకు స్పష్టమైన విధానం ఏర్పాటు చేయడంపై వారు చర్చించారు. తెలంగాణ విజ్ఞప్తులపై సింధియా సానుకూలంగా స్పందించారు. కేంద్రం సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

## వాహన్ తిప్పలు.. దళారుల రాజ్యం

**హైదరాబాద్ :** 'రవాణా శాఖ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా డిజిటల్ సేవలను సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్రీకృత 'వాహన్' పోర్టల్ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. సాంకేతిక సమస్యల కారణంగా ఆన్‌లైన్ సేవలు సకాలంలో అందకపోవడంతో సామాన్యులు విసిగిపోతున్నారు. ఇదే తరుణాన్ని ఆసరాగా చేసుకుని దళారులు (ఏజెంట్లు) వేలల్లో డబ్బులు తీసుకుంటూ సామాన్యులను దోచుకుంటున్నారు. లర్నింగ్ లైసెన్స్ (ఒఒఖీ), డ్రైవింగ్ లైసెన్స్ పునరుద్ధరణ (రెక్టిఫికేషన్/రిన్యూవల్), చిరునామా మార్పు, డూప్లికేట్ లైసెన్స్ వంటి విభిన్న రకాల సేవల కోసం దేశవ్యాప్తంగా ఒకే విధానం ఉండేలా ఈ పోర్టల్‌ను రూపొందించారు. రాష్ట్ర రవాణా శాఖ ఇటీవల ఈ విధానంలోకి మారినప్పటికీ, అప్పటి నుంచి సాంకేతిక లోపాలు నిత్యకృత్యంగా మారాయి. గతంలో నిమిషాల్లో పూర్తయ్యే డ్రైవింగ్ టెస్ట్ స్లాట్ బుకింగ్ ప్రక్రియ, ఇప్పుడు అరగంట దాటినా కావడం లేదు. ఎల్ఎల్ఆర్ దరఖాస్తుకు మొబైల్ నంబర్ ఆథెంటికేషన్ కావడం లేదు. సరైన సైజులో ఫోటోలు, సంతకం, ఇతర ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేసినప్పటికీ వెబ్‌సైట్‌లో లోపాలు తలెత్తుతున్నాయి. సొంతంగా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రయత్నిస్తే వెబ్‌సైట్ పనిచేయకపోవడం, అదే రవాణా కార్యాలయాల్లోని ఏజెంట్లను ఆశ్రయిస్తే వెంటనే స్లాట్ బుకింగ్ అయిపోతుండటం గమనార్హం. వెబ్‌సైట్‌లో ప్రతి సేవకు ఒక నిర్దిష్టమైన ప్రభుత్వ రుసుము ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం దళారులు చెప్పిందే వేదంగా మారుతోంది. ఆన్‌లైన్ ఫీజుతో సంబంధం లేకుండా ఒక్కో సేవకు ఒక్కో రకమైన ధర నిర్ణయించి వాహనదారుల నుంచి వేల రూపాయలను వసూలు చేస్తున్నారు."నా కుమారుడికి లైసెన్స్ కోసం సొంతంగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేయడానికి ఎంత ప్రయత్నించినా కాలేదు. కానీ స్థానిక ఆర్టీఓ ఆఫీసులో ఒక ఏజెంట్‌ను సంప్రదించగానే వెంటనే స్లాట్ బుక్ అయింది. ఇందుకోసం అతనికి రూ. 3 వేలు ఇవ్వాల్సి వచ్చింది. రవాణా శాఖ ఆఫీసుల చుట్టూ తిరగకుండా సొంతంగా చేసుకోవచ్చని చెబుతున్నా, ఆచరణలో మాత్రం దళారులను ఆశ్రయించనిదే పని కావడం లేదు అని"ఆసిఫ్ నగర్‌కు చెందిన ఒక వాహనదారుడు ఆవేదన వ్యక్తం చేశారు.పోర్టల్‌లో ఎలాంటి సమస్యలు లేవని రవాణా శాఖ అధికారులు పైకి చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. జాతీయ సంస్థ 'ఎన్ఐసీ' (ఔఎఅ) నుంచి అవసరమైన టెక్నికల్ సపోర్ట్ తీసుకుంటున్నామని, 'వాహన్' పోర్టల్‌లో మరిన్ని కొత్త మాడ్యూళ్లను దశలవారీగా ప్రవేశపెడతామని అధికారులు పేర్కొంటున్నా

## చెక్కులు మాయం.. పేదవాడి కడుపు కొట్టేదెవరు?

- బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్



**సీకే న్యూస్ ప్రతినిధి,** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో పేదవాడి ప్రాణాలను కాపాడాల్సిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, అధికార పక్షం కనుసన్నల్లో మాయమవుతున్నాయిని బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ అన్నారు

ఆయన బాధితుల పక్షాన నిలబడి, ఈ దారుణాన్ని నిలదీశారు.

ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడి, అప్పుల ఊబిలో కూరుకుపోయిన పేదవాడికి దక్కాల్సిన చిన్న భరోసా ఆ చెక్కు, కానీ, అది ఇప్పుడు ఎవరి జేబుల్లోకి వెళ్తోంది? పాలకుల కనుసన్నల్లో ఈ చెక్కులు మాయమవుతుంటే, పేదవాడు తన కన్నీళ్లను ఎవరికి చెప్పుకోవాలి? అడుగుతున్నారు .. ఆకలితో అలమటించే వారి సాయాన్ని దోచుకోవడానికి మీకెంత ధైర్యం? అధికార మదంతో పేదవాడిని నిలువునా ముంచుతున్న ఈ అరాచకానికి అంతం లేదా?' ప్రశ్నించారు

ప్రభుత్వం మారినా, పేదవాడికి అందాల్సిన సాయం ఆగిపోకూడదు. మాయం చేసిన ఆ చెక్కుల వెనుక ఉన్నది ఎవరు? లబ్ధిదారులకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు? ఇప్పటికైనా అధికారులు స్పందించి మాయమైన చెక్కులను బాధితులకు అందజేయాలి. లేదంటే, పేదవాడి కన్నీళ్లకు కారకులైన మీపై బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం ఉధృతం చేస్తాం!'

ప్రాణం తీసే అప్పుల కంటే.. ఆదుకోవాల్సిన చెక్కులు మాయం కావడం పేదవాడిని మరింతగా కుంగదీస్తోంది. వెంటనే బాధితులకు న్యాయం జరగాలి!"

## కేరళ ప్రమాద బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:** ఇటీవల కేరళ రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ సతీమణి సుధా గారిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం ఉదయం వారి నివాసంలో పరామర్శించారు.

ఈ సందర్భంగా బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ప్రమాదానికి గల కారణాలపై కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎలాంటి అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విశ్రాంతి తీసుకుంటూ త్వరగా కోలుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, గోపాల్పేట మండల మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు సత్యశీలారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం గ్రామపంచాయతి బయ్యారం బొడ్రాయ్ దగ్గర మోడెమ్ సారయ్య గారు అనారోగ్యం తో మరణించగా వారి భౌతికకాయ్యాన్ని సందర్శించి నివాళులు అర్పించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సీకే న్యూస్ ప్రతినిధి,** బయ్యారం బొడ్రాయ్ సెంటర్ దగ్గర మోడెమ్ సారయ్య గారు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈ రోజు తెల్లవారు జామున మరణించగా వారి స్వగృహంలో భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించిన బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎంపీపీ, మాజీ టీపీసీసీ నాయకులు గుగులోత్ కిషన్ నాయక్ గారు మోడెమ్ సారన్న యధార్ధ వాది అని స్నేహితులతో చాలా సరదాగా ఉండేవారు అని ప్రజలతో మమేకం అయ్యే మనసత్వం వారిది అని ఆయన భౌతికంగా దూరం కావడం చాలా బాధకరం అన్నారు,వారి కుటుంబానికి ఎల్ల వేళల తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అన్నారు అదే విధంగా ఈ నెల 25 వ తేదిన బయ్యారం బొడ్రాయ్ దగ్గర బయ్యారం నుండి జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, రైల్వే కానిస్టేబుల్ మాడే రాజమల్లు గారి కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులతో జరిగిన విషయం గురించి అరా తీశారు రాజమల్లు నా క్లాస్ మెంట్ మరియు మంచి మిత్రుడు అని ఆయన మరణ వార్త కలచి వేసింది అని ఆ రోజు అందుబాటులో లేక రాలేక పోయనని తెలియజేస్తూ వారి కుటుంబానికి ఎల్ల వేళల తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు

ఈ కార్యక్రమంలో బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి జనార్ధన్, కంకటి నారాయణ, నందగిరి భద్రయ్య, మండల మహిళా నాయకురాలు నందిపాటి బవాణి, ఎనుగుల రంజిత్, తుపాకుల సతీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# రానున్న వర్షాల నేపథ్యంలో అప్రమత్తం

- మండల అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం
- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం





**సీకే న్యూస్ ప్రతినిధి,. ఇస్లావత్ నరసింహ ఏన్కూరు మే 27 2026:** ఏన్కూరు మండలంలో రాబోయే భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచిస్తూ మండల అభివృద్ధి కార్యాలయం (ఎంపీడీవో కార్యాలయం)లో మండల స్థాయి అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించగా, తహసీల్దార్ సిహెచ్. శేషగిరిరావు, ఎంపీవో జి.వి.ఎస్ నారాయణ ముఖ్యంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో వర్షాల సమయంలో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువుల సమీప ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

గ్రామాల్లో ఎక్కడైనా నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ కాలువలను వెంటనే శుభ్రం చేయాలని గ్రామపంచాయతీ అధికారులకు సూచించారు. చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. దోమల వ్యాప్తి ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్, బ్లీచింగ్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు.

వైద్య శాఖ అధికారులు గ్రామాల్లో జ్వరాలు, వైరల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైతే ప్రత్యేక వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.

విద్యుత్ శాఖ అధికారులు గాలివానలు, భారీ వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, వైర్లను వెంటనే సరిచేయాలని ఆదేశించారు. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించే విధంగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.

వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వర్షాకాల పంటలపై అవగాహన కల్పించాలని, పంట నష్టాలు తగ్గేలా సూచనలు ఇవ్వాలని తెలిపారు. అలాగే పశుసంవర్ధక శాఖ అధికారులు పశువులకు వ్యాధులు రాకుండా అవసరమైన టీకాలు, వైద్య సేవలు అందించాలని సూచించారు.

రెవెన్యూ శాఖ అధికారులు వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ ప్రజలకు ముందస్తు హెచ్చరికలు అందించాలని సూచించారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తగ్గించగలమని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సిబ్బంది, గ్రామపంచాయతీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో ఈదురుగాలుల బీభత్సం



- కరెంటు తీగలు తెగి రోడ్డు మీద పడటంవల్ల వాహనాలకు రాకపోకలు ఇబ్బందులు.
- సర్పంచ్ చాపలమడుగు వీరబాబు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామం నుండి నామవరం వెళ్లే రోడ్డుకు ఈదురుగాలుల బీభత్సం- కరెంటు పోల్స్ కు ఉన్న తీగలు తెగి రోడ్డు మీద పడటంవల్ల వాహనాలకు రాకపోకలు అంతరాయం కలిగినది. రోడ్లు ఇరువైపులా ఉన్న భారీ చెట్లు విరిగి రోడ్డు మీద అడ్డంగా పడి ఉన్నాయి. దీనితో తిర్లాపురం గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈదురుగాలుల వల్ల విద్యుత్ తీగలు తెగి రోడ్లపై పడటం అత్యంత ప్రమాదకరం. ఇలాంటి పరిస్థితిలో ప్రాణాపాయం జరగకుండా ఉండటానికి తక్షణమే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలియపరిచారు.

తిర్లాపురం ముందు జాగ్రత్త చర్యలు : తెగిపడిన విద్యుత్ తీగలకు, కరెంటు స్తంభాలకు కనీసం 10 మీటర్ల దూరంలో ఉండాలి. అవి కరెంట్ లేని తీగల్లా అనిపించినా, ప్రమాదకరమైన లైవ్ వైర్లు కావొచ్చు.

నీటిలో నడవొద్దు: రోడ్లపై నీరు నిలిచి ఉంటే, కరెంటు ప్రసరించే అవకాశం ఎక్కువ కాబట్టి ఆ ప్రాంతాల్లో అడుగు పెట్టవద్దు. వాహనదారులు: మీరు ప్రయాణిస్తుంటే ఆ ప్రాంతానికి దూరంగా వాహనాన్ని నిలిపివేయండి.

కరెంటు తీగలు మీ వాహనం మీద పడితే లోపల కూర్చోవడం సురక్షితం.

కిందికి దూకడానికి ప్రయత్నించవద్దు. సహాయం కోసం అత్యవసర సహాయం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం సంబంధిత విద్యుత్ బోర్డు అధికారులను లేదా స్థానిక విపత్తు నిర్వహణ బృందాలను సంప్రదించాలి. మీకు తెలియపరుస్తున్నాను.

## శ్రీవర్షాలకు తడిసిన ధాన్యం: కలెక్టర్‌కు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫోన్.



**సి కే న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనాలి రైతు నష్టపోకూడదు

వనపర్తి జిల్లాలో అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యం తడిసి మొలకెత్తుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పెద్దమందడి, ఘనపూర్ మండలాల్లో పర్యటించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రైతుల సమస్యలు తెలుసుకుని వెంటనే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు తడిసిన, రంగు మారిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనాలి. రైతు నష్టపోకూడదుఅని ఆయన డిమాండ్ చేశారు. 90 లక్షల టన్నుల లక్ష్యానికి గానూ 40% కొనుగోళ్లు కూడా పూర్తి కాలేదని, ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని నిరంజన్ రెడ్డి విమర్శించారు.

ప్రధాన డిమాండ్లు

ధాన్యాన్ని వెంటనే రైతు వేదికలకు తరలించాలి

లారీలు సమకూర్చని ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

తేమతో సంబంధం లేకుండా మద్దతు ధర చెల్లించాలి

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

## అశోక్ నగర్ జిపి లో జరిగిన నిధుల గోల్ మాల్ పై విచారణ జరపాలి

- గుడిపూడి రాధాకృష్ణ
- బిజెపి వరంగల్ జిల్లా కార్యదర్శి ఒ నర్సంపేట నియోజకవర్గ సంస్థాగత కన్వీనర్.



ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామపంచాయతీలో 2024-2025 మరియు 2025-2026 జీపీ కి వచ్చిన నిధులు స్వాహా చేసినట్టు తెలిసింది. ఇంటి పన్నులు, రూముల అద్దె డబ్బులు, స్వర్ణ రథం, వాటర్ ట్యాంకర్ ద్వారా వచ్చిన డబ్బులను దుర్వినియోగం చేసినట్టు తెలిసింది..ఈ రెండు సంవత్సరాల కాలంలో సుమారు 9 లక్షల రూపాయలు జమ చేయాల్సి ఉండగా, 4 లక్షల 62 వేలు మాత్రమే జమ చేశాడని నిన్న జరిగిన గ్రామ సభలో నూతన పాలకవర్గం తెలియజేయడం జరిగినది, మిగతా నిధులు ఎక్కడ..?ఆ రెండు సంవత్సరాల కాలంలో పనిచేసిన కార్యదర్శి గారు డిప్యూటేషన్ పై వెళ్లి... నూతన కార్యదర్శిగా వచ్చిన వారికి నేటి వరకు బాధ్యతలు అప్పగించలేదు, ఇట్టి విషయంపై గ్రామ సర్పంచ్ మరియు నూతన కార్యదర్శి మండల అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు, నూతన కార్యదర్శి వచ్చి ఒక నెల 15 రోజులవుతున్న నేటికీ బాధ్యతలు తీసుకోలేదు, ఆ రెండు సంవత్సరాల కాలంలో పనిచేసిన కార్యదర్శి నిధుల దుర్వినియోగం పై విచారణ జరపాలని...., గ్రామాల అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి అధికారులు చేసే నిధుల దుర్వినియోగం వల్ల ప్రభుత్వాలకు చెడ్డ పేరు వస్తుంది, తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అశోక్ నగర్ గ్రామపంచాయతీలో జరిగిన నిధుల గోల్ మాల్ పై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాను.

## భద్రాచలంలో విస్తృత వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు.

**సి కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 27,** భద్రాచలం పట్టణంలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పట్టణ పోలీసులు విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు.

డీఎస్పీ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రధాన కూడళ్లలో వాహనాలను తనిఖీ చేశారు. అనుమానాస్పద వాహనాలు, పత్రాలు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ మరియు ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేందుకు ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. పట్టణ పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.



# దక్షిణ అయోధ్యలో ధ్వంసమైన జాతీయ రహదారులు......!

- పాలకుల నిర్లక్ష్యంతో ప్రమాదాలకు నిలయంగా భద్రాచలం.
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి.
- ధ్వంసం అయిన జాతీయ రహదారిపై సిపిఐఎం ఆధ్వర్యంలో నిరసన.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 27,దక్షిణయోధ్యగా విరజిల్లుతున్న భద్రాచలం పట్టణంలో జాతీయ రహదారులు దారుణంగా ధ్వంసం అయిపోతున్నాయని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి అన్నారు. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో పవిత్ర పుణ్యక్షేత్రం ప్రమాదాలకు నిలయంగా మారిందని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల మరమ్మతులకు గురైన ప్రమాదాలకు కారణమవుతున్న చర్ల రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ చర్ల వెంకటాపురం మండలాల నుండి వచ్చే ఇసుక లారీలతో భద్రాచలం నుండి వెంకటాపురం వరకు జాతీయ రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోతుందని అన్నారు. ప్రధానంగా భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి నన్నపనేని మోహన్ హైస్కూల్ వరకు తారుతో పోసిన జాతీయ రహదారి విధ్వంసం గా మారిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య దర్శనానికి వచ్చే యాత్రికులు పర్ణశాలకు వెళ్లాలంటే చుక్కలు కనబడుతున్నాయని ఒక్కసారి ఈ రహదారిపై ప్రయాణించిన యాత్రికులు మరోసారి భద్రాచలం పేరు ఎత్తితేనే భయపడిపోయే పరిస్థితులు వచ్చాయని అన్నారు. జాతీయ రహదారుల మరమ్మతులు చేపట్టాలని సిపిఐఎం ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా దశల వారి ఉద్యమాలను చేస్తున్న పాలకులు స్పందించడం లేదని అన్నారు. సిపిఎం జిల్లా రాష్ట్ర స్థాయి నాయకత్వం పలుమార్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకు వినతి పత్రాలు అందించారని నర్సారెడ్డి సందర్భంగా గుర్తు చేశారు. రోడ్డు భవనాల శాఖ మంత్రి తోపాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన హామీ ప్రకటనలకే పరిమితమైందని ఇప్పటివరకు రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం చొరవ చూపలేదని నర్సారెడ్డి ఆరోపించారు. ఇటీవల జరిగిన అత్యధిక రోడ్డు ప్రమాదాలు ఈ రహదారిపైనే జరిగిన పాలకులు స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రజా పాలన ప్రగతి పాలన పేరుతో సొంత ప్రచారాలు చేసుకుంటున్న ప్రభుత్వం దక్షిణాయోధ్య రహదారులపై శ్రద్ధ చూపాలని నరసారెడ్డి హితవు పలికారు. యుద్ధ ప్రాతిపదికన భద్రాచలం పట్టణంలోని జాతీయ రహదారి మరమ్మతులు పనులు చేపట్టకపోతే సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్ పార్టీ నాయకులు అంజి భూషణం శ్రీను రమేషు తదితరులు పాల్గొన్నారు

# ఎండ తీవ్రత నుంచి రక్షణకు సిబ్బంది జాగ్రత్తలు పాటించాలి : ఎస్పీ రోహిత్ రాజు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 27,జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వేసవి ఎండల నేపథ్యంలో పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రహదారులపై విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది సమ్మర్ కిట్లు వెంట తీసుకెళ్లాలని, డీహైడ్రేషన్‌కు గురికాకుండా తరచుగా మంచినీరు తాగాలని ఎస్పీ సూచించారు. ప్రజాసేవ తో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా శ్రద్ధ వహించాలని తెలిపారు. రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేయాలని, పశువుల అక్రమ రవాణా నివారణకు చెక్పోస్టుల వద్ద గస్తీ పెంచాలని ఆదేశించారు.

పెండింగ్ కేసులను సమగ్ర దర్యాప్తుతో త్వరితగతిన పరిష్కరించాలని, రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి, కరుణాకర్, ప్రతాప్, ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

# డీలర్లు చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలి

- మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర
- చింతకాని ఎస్సై వీరేందర్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. డీలర్లు అందరూ విత్తన చట్టం పురుగుమందుల చట్టం ఎరువుల చట్టం లకు లోబడి వ్యాపారం చేయాలని డీలర్లకు సూచించారు. నాగులవంచ రైతు వేదికలో చింతకాని మరియు బోనకల్ మండలాల ఇన్పుట్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. వానాకాలం సమీపిస్తున్న సందర్భంగా డీలర్లు అందరూ విత్తనాలను మంచి కంపెనీల నుంచి తెప్పించి రైతులకు అమ్మాలని దానికి సంబంధించిన ఇన్వాయిసులు ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు మరియు గ్రో అవుట్ రిజల్ట్స్ దగ్గర పెట్టుకోవాలని స్టాక్ రిజిస్టర్ లను ప్రతిరోజు అప్డేట్ చేయాలని డీలర్లకు సూచించారు. రైతుల ప్రయోజనార్థం రైతులకు అమ్మేటువంటి విత్తనాల గుణగణాలను రైతులకు వివరించాలని మరియు రైతులకు సరియైన రీతిలో గైడెన్స్ ఇవ్వాలని కోరారు. ప్రతి నెల 5వ తారీఖున ఫ్యామిలీలో విత్తన స్టాక్ రిపోర్టును అప్డేట్ చేయాలని ఏ డి ఏ డీలర్లకు ఆదేశించారు. ఎరువులకు సంబంధించిన ఓ ఫార్ములను లైసెన్స్ లో పొందుపరచుకోవాలని మరియు పురుగుమందులకు సంబంధించిన ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు లైసెన్స్ లో పొందుపరచుకోవాలని డీలర్లను ఆదేశించారు. ఎక్స్పైర్ స్టాక్ ఉన్నట్లయితే సపరేట్గా ఉంచి ఎక్స్పైర్ స్టాక్ నాట్ ఫర్ సేల్ అని బోర్డు పెట్టాలని డీలర్లకు సూచించారు. లైసెన్సులను కనిపించే విధంగా డిస్ప్లే చేయాలని మరియు స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను పురుగుమందులను మాత్రమే సరఫరా చేయాలని ఎవరైనా నిబంధనలను అతిక్రమించినట్లయితే వారి మీద చర్యలు తీసుకోబడుదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతకాని ఏవో సోములపల్లి మానస, బోనకల్ ఏవో పసునూరి వినయ్ కుమార్, ~ాజుూ కళ్యాణి మరియు తేజ పాల్గొన్నారు

# తల్లిదండ్రుల కష్టానికి మీ మార్కులే ప్రతిఫలం.



ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 27,తల్లి నవమాసాలు మోసి మీకు జన్మనిచ్చిన, మీ భవిష్యత్తును బాగు చేయడానికి మీ తండ్రి ఎంత కష్టపడ్డాడో దానికి ప్రతిఫలం 10వ తరగతిలో మీరు సాధించిన మార్కులు వారు పడ్డ కష్టానికి మంచి గుర్తింపు తెచ్చాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు మరియు గురుకులం కళాశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ వరకు చదివి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సన్మానంతో పాటు ప్రశంసా పత్రాలు పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మీకు జన్మనిచ్చింది తల్లిదండ్రుల అయిన తల్లిదండ్రుల తర్వాత గురువులు కూడా తల్లిదండ్రుల పాత్ర పోషించి మీ మంచి చెడ్డలు చూసుకుంటూ 10 సంవత్సరాలు విద్యాబుద్ధులు నేర్పించి మీ యొక్క భవిష్యత్తును బంగారు బాటలో తేవడానికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదివిన విద్యార్థినీ విద్యార్థులు సాధించిన మార్కులు తెలంగాణ రాష్ట్రంలోనే మన జిల్లాకు మంచి పేరు వచ్చిందని, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించినంత మాత్రాన ఇంతటితో మీ జైత్రయాత్ర ఆపకూడదని, రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ లో వచ్చిన మార్కులతో ఎంసెట్, నీట్, జేఈఈ మరియు ఇతర గ్రూప్స్ రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని ఆ దిశగా ఈ రెండు సంవత్సరాలు కష్టపడి చదవాలని పిల్లలకు సూచించారు. ఎంపీసీ, బైపిసి చదివిన పిల్లలు బీటెక్, ఎంబీబీఎస్ కోర్సులు చేయడానికి ఉపకరిస్తాయని, సిఇసి, హెచ్ఈసి చదివిన పిల్లలు గ్రూప్స్ కాంపిటేటివ్ ప్రిపేర్ అయ్యే వారికి సివిల్స్ ఎంట్రెన్స్ రాసేవారికి దాదాపు 50 శాతం ప్రశ్నలు ఈ కోర్సులు చదివిన వారికి తప్పకుండా వస్తాయని ఆ దిశగా మీరు అనుకున్న సబ్జెక్టు తీసుకొని బాగా చదివి వృద్ధిలోకి రావాలని అన్నారు.

ఇంటర్మీడియట్ చదువుకుంటూనే మీ యొక్క కెరీర్ పై దృష్టి సారించి మంచి మార్కులు తెచ్చుకొని మీ తల్లిదండ్రులకు మరియు మీ గ్రామానికి మీకు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆయన అన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో పదవ తరగతి పరీక్షలలో 550 పైన మార్కులు సాధించిన 19 మంది బాల బాలికలకు, ఖమ్మం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల నుండి ఇద్దరు అలాగే 550 పైన మార్కులు సాధించిన నలుగురు బాలురు, ఐదుగురు బాలికలకు, గురుకులం పాఠశాలలో ఎనిమిది మంది బాలురు, ఇద్దరు బాలికలు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఐదుగురు బాలురు, నలుగురు బాలికలు, ఇంటర్ రెండవ సంవత్సరంలో నలుగురు బాలురు, ఇద్దరు బాలికలు, జేఈఈ మెయిన్స్ ఐదుగురు బాలురు, ఎఫ్ సెట్ అగ్రికల్చర్ ఇద్దరు బాలురు, ముగ్గురు బాలికలు, ఎఫ్ సెట్ ఇంజనీరింగ్ నలుగురు బాలురు, ఒక బాలిక అత్యుత్తమ మార్కులు సాధించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు అశోక్, విజయలక్ష్మి, ఏ సి ఎం ఓ లు రమేష్, రాములు, ఏ టి డి ఓ చంద్ర మోహన్, భారతీదేవి, క్రీడల అధికారి గోపాలరావు మరియు ప్రిన్సిపాల్ లు, హెచ్ఎంలు, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి ధాన్యం రక్షణ చర్యలు చేపట్టాలి.



జిల్లా కలెక్టర్ అంకిత్

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 27,చుంచుపల్లి మండలం పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, రవాణా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో సుమారు 1200 క్వింటాళ్ల ధాన్యం నిల్వలు ఉన్నాయని, వాటిని సుజాతనగర్‌లోని రైస్ మిల్‌కు రెండు రోజులలోపు తరలింపు పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, కవర్లు ఏర్పాటు చేసి పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షపు నీరు ధాన్యం నిల్వల వద్ద చేరకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలిస్తూ లోడింగ్, రవాణా పనులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. రైతులకు కేంద్రాల్లో తాగునీరు, నీడ, సదుపాయాలు వంటి అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు .అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంటడి సి ఓ ప్రేమ్ కుమార్, డి ఎం సతీష్, చుంచుపల్లి తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్




సీ కే న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ త్యాగం, సహనం, సోదరభావానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వనపర్తి జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ శుభాకాంక్షలు తెలిపారు

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, దయ, సోదరభావం వంటి గొప్ప మానవీయ విలువలను చాటిచెప్పే పవిత్రమైన పర్వదినమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగను కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

జిల్లాలో బక్రీద్ వేడుకలు శాంతియుత వాతావరణంలోపరస్పర గౌరవభావంతో నిర్వహించుకోవాలని సూచించారు. సామాజిక ఐక్యతను కాపాడుతూ, పరస్పర సహకారంతో పండుగను విజయవంతంగా జరుపుకోవాలని కోరారు.

పండుగ సందర్భంగా ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎటువంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు

# గేదెలు అడ్డు రావడంతో ఘోర రోడ్డు ప్రమాదం.. యువతి పరిస్థితి విషమం...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 27,మణుగూరు మండలం రామనజవరం -- తిర్లాపురం ప్రధాన రహదారిపై గేదెలు అడ్డు రావడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పగిడేరు గ్రామానికి చెందిన ఓ యువతి తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. తిర్లాపురం పెట్రోల్ బంకులో విధులు నిర్వహిస్తున్న ఆమె డ్యూటీకి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన యువతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వెంటనే స్థానికులు స్పందించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

స్థానికులు, పోలీసులు ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు.

# తండ్రి కల నెరవేర్చిన కూతుర్లు

- పోలీసు ఉద్యోగ బాధ్యతల మధ్య కుమార్తెల భవిష్యత్తుకు బాటలు వేసిన తండ్రి
- పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా, సాధ్యమే
- ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచిన తండ్రి తాజుద్దీన్,
- కానిస్టేబుల్ ఇద్దరు కుమార్తెలను ఘనంగా సన్మానించిన, మెదక్ ఎస్పీడి. వి.శ్రీనివాస రావు,



**మే 27 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట పట్టణానికి చెందిన, ముస్లింలు ఆడపిల్లలు, కలలు కనడం ప్రతి ఒక్కరికీ సాధ్యం... కానీ ఆ కలలను నిజం చేయడానికి జీవితాన్నే అంకితం చేసే తల్లిదండ్రులు చాలా అరుదు. అలాంటి ఓ తండ్రి కష్టం, త్యాగానికి ప్రతీకగా నిలిచిన సంఘటన మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హృదయాలను హత్తుకుంది. మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎండీ తాజుద్దీన్ కుమార్తెలు డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు ఎంబీబీఎస్ పూర్తి చేసిన సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్, వారిని జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. చిన్న గ్రామమైన చేగుంటలో జన్మించి, సాధారణ కుటుంబ పరిస్థితుల్లో పెరిగిన ఈ ఇద్దరు కుమార్తెలు,స్థానిక పాఠశాలలోనే చదువుకుని, అనంతరం ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లి కఠోర శ్రమతో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతంలో పరిమిత వనరులు ఉన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగి వైద్య విద్యను పూర్తిచేయడం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు ఉద్యోగం అంటే నిత్యం ఒత్తిడి, బాధ్యతలు, కుటుంబానికి దూరంగా సేవలు. అలాంటి పరిస్థితుల్లో కూడా తన కుమార్తెల భవిష్యత్తు కోసం ఎండీ తాజుద్దీన్ చేసిన కృషి అభినందనీయము. తండ్రి కలలను పిల్లలు నిజం చేసిన ఈ ఘటన ప్రతి కుటుంబానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు భావోద్వేగానికి గురయ్యారు. మా కలలను నిజం చేయడానికి మా నాన్న ఎన్నో కష్టాలు పడ్డారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా, మమ్మల్ని చదివించాలనే తపన ఆయనలో ఎప్పుడూ తగ్గలేదు. హైదరాబాద్ నుంచి మెదక్ వరకు రాత్రింబవళ్లు ప్రయాణాలు చేసినా, అలసటను బయటపెట్టలేదు. మాకు ధైర్యం చెప్పి, ముందుకు నడిపించారు అని కన్నీటి కళ్లతో తెలిపారు. మా కోసం తన సంతోషాలను పక్కన పెట్టి, మా భవిష్యత్తు కోసం ప్రతి క్షణం కష్టపడ్డారు. ఈ రోజు మమ్మల్ని సమాజం డాక్టర్లు అని గౌరవిస్తే... ఆ గౌరవానికి అసలైన అర్హుడు మా నాన్నే. మా విజయాల వెనుక ఉన్న ప్రతి కష్టం ఆయనదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలెందర్, ఆర్ఎసై నరేష్, రైటర్ శ్రవణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కార్మికులను రెండుసార్లు ఫోటోలు తీసే పద్ధతిని రద్దు చేయాలి..

- ఉపాధి పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి..
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 27,** ఉపాధి హామీ కార్మికులను రెండుసార్లు ఫోటోలు తీసే పద్ధతిని రద్దు చేయాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు. భద్రాచలం పంచాయతీ పరిధిలో మనుబోతుల చెరువు నందు జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఉపాధి పని చేసే కూలీలను పని ప్రారంభానికి ముందు ఒకసారి పని పూర్తయ్యాక మరోసారి ఫోటోలు తీస్తూ సమయం అంతా వృధా చేయటం జరుగుతుందని దీనివల్ల పని సరిగా చేయలేకపోతున్నామని కూలీలు సంఘం నాయకులకు తెలిపారు. ఫోటోలు పని ప్రదేశంలో కాక ఐటిడిఏ లోని ఉపాధి కార్యాలయం నందు తీయడం వల్ల పని ప్రదేశం నుండి రెండుసార్లు ఉపాధి కార్యాలయం వరకు వెళ్ళవలసి వస్తుందని చాలా ఇబ్బంది పడుతున్నామని కూలీలు సంఘం నాయకుల వద్ద వాపోయారు. ఉపాధి పని ప్రదేశంలోనే ఫోటోలు తీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఎండలో నీడ లేకపోవడం వల్ల మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే నీడ ఏర్పాటు చేయాలని తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని స్వామి డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత పెరుగుతున్నందున కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సౌభాగ్యం సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు..

# తెలుగు దేశం పార్టీ మహానాడు పండుగ కార్యక్రమం పాల్గొన్న చింతకానీ మండలం నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మంలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగ కార్యక్రమంలో పాల్గొన్న చింతకాని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు క్రియాశీలక సభ్యులు పార్టీ అభిమానులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శి ముఖ్య నాయకులు తదితరులు కార్యక్రమం పాల్గొన్నారు

# జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలు స్వయంపోషకంగా ఎదగాలి

## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి



**సి కే న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ :** రాష్ట్రంలోని అన్ని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలు వ్యయపోషకంగా ఎదగాలని, అందుకు అవసరమైన సంపూర్ణ మద్దతు అందజేస్తామని తెలిపారు. ఈరోజు ఎండీ డాక్టర్ . సోనీ బాలదేవి తో కలిసి డివైఎస్ఓలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు కేవలం ఆరంభ శూరత్వంగా మిగిలిపోకుండా, ప్రతి క్రీడా ప్రాంగణాన్ని పూర్తి స్థాయి క్రీడా సదుపాయాలతో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

జిల్లాల వారీగా గ్రామీణ క్రీడా ప్రాంగణాల సమాచారాన్ని ఏకీకృతం చేసి, ఆయా ప్రాంతాల స్థానిక అవసరాలకు అనుగుణంగా మైదానాలను అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. అలాగే జిల్లా క్రీడా ప్రాధికార సంస్థల ఆధ్వర్యంలో ఉన్న స్టేడియాల్లో స్థానికంగా డిమాండ్ ఉన్న క్రీడా అంశాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

జిల్లా క్రీడా ప్రాంగణాల్లో అనువైన ప్రదేశాల్లో కమర్షియల్ భవనాల నిర్మాణం చేపట్టి, వాటి ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో ప్రజాదరణ పొందిన క్రీడలలో స్పోర్ట్స్ అథారిటీ ద్వారా ఏ విధమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించవచ్చో గుర్తించి ప్రతిపాదనలు పంపాలని కోరారు.

అవసరమైన కోచ్‌లు మరియు సిబ్బంది నియామకాలకు సంబంధించి ప్రతిపాదనలు పంపితే, వాటిని సమగ్రపరచి ప్రభుత్వ అనుమతితో త్వరితగతిన నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా కలెక్టర్లు మరియు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని జిల్లాల క్రీడాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆదేశించారు.

జిల్లాల్లో స్టేడియాలకు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

ఎండీ డాక్టర్ . సోనీబాలదేవి మాట్లాడుతూ, తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు సంబంధించి జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారులు ఒక ప్రామాణిక ఫార్మాట్ రూపొందించి, పూర్తి సమాచారాన్ని ప్రధాన కార్యాలయానికి సమగ్రంగా పంపించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు శ్రీమతి అనిత, రవీందర్, ఇంజనీర్ శ్రీనివాస్, ఎస్టేట్ అండ్ లీగల్ విభాగం మరియు ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో వాటర్ ప్లాంట్లపై అధికారుల ప్రత్యేక దృష్టి



- అధిక ధరలకు నీటి విక్రయాలపై ఆరా
- ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి : అధికారులు
- నీటి నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్న ఆర్డబ్ల్యూఎస్ శాఖ

**సి కే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు మే 27 2026:** ఏన్కూరు మండలంలో మినరల్ వాటర్ ప్లాంట్లు అధిక ధరలకు తాగునీటిని విక్రయిస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు అందడంతో మండల అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో మండలంలోని వాటర్ ప్లాంట్ యజమానులను ఎంపీడీవో కార్యాలయానికి పిలిపించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఎమ్మార్వో సిహెచ్ శేషగిరిరావు, ఎంపీఓ జి.వి.ఎస్ నారాయణ పాల్గొని ప్లాంట్ యజమానులతో చర్చించారు. సమావేశంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించడం ప్రతి వాటర్ ప్లాంట్ యజమాని బాధ్యత అని తెలిపారు. ప్రస్తుతం మండలంలోని కొన్ని గ్రామాల్లో మినరల్ వాటర్ ధరలు అధికంగా వసూలు చేస్తున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందన్నారు. వేసవి కాలం, తాగునీటి అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు విక్రయాలు చేయడం సరికాదని, ప్రజల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సరసమైన ధరలకు నీటిని విక్రయించాలని సూచించారు.

గ్రామ పంచాయతీల నుంచి తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకుని నిబంధనల ప్రకారం వ్యాపారం నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. లైసెన్స్ లేకుండా వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని అన్ని ప్లాంట్లు స్థానిక సంస్థల నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో సెప్టిక్ ట్యాంకుల పక్కనే బోర్లు డ్రిల్ చేసి అదే నీటిని శుద్ధి పేరుతో వినియోగిస్తున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి చర్యలు ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని తెలిపారు. తాగునీటి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎమ్మార్వో సిహెచ్ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ వ్యాపారాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు హానికరంగా మారే విధంగా ఎవరూ వ్యవహరించరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సంబంధిత శాఖల ద్వారా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఎంపీఓ జి.వి.ఎస్ నారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్లు తప్పనిసరిగా స్థానిక సంస్థల అనుమతులు పొందాలని సూచించారు. పరిశుభ్రత, నీటి నిల్వ విధానం, ప్లాంట్ల నిర్వహణ వంటి అంశాల్లో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

ఈ విషయమై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి మండలంలోని వాటర్ ప్లాంట్లలో వినియోగిస్తున్న నీటిపై ప్రత్యేక పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అవసరమైన చోట ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నీటి నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపిస్తామని చెప్పారు. నీటి నాణ్యతలో లోపాలు తేలితే సంబంధిత ప్లాంట్లపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.

ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందించడం ప్రతి వాటర్ ప్లాంట్ యజమాని బాధ్యత అని అధికారులు మరోసారి స్పష్టం చేశారు. మండలంలో నిబంధనలు పాటించని ప్లాంట్లపై త్వరలోనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించే అవకాశం ఉందని సమాచారం.

# 40 రోజులు ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ కార్యక్రమం



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ

**గరిడేపల్లి సికేన్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**

ఎస్సీ వర్గీకరణ ప్రధాత, ఆరోగ్యశ్రీ, పెన్షన్ల అమలుకై ముఖ్య పాత్ర పోషించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు 40 రోజుల గో,టు విలేజ్ కార్యక్రమం నిర్వహించాలని గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలపడం జరిగింది.

ముఖ్యంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలు పోరాడి సాధించిన ఎస్సీ వర్గీకరణ సాధన సత్ఫలితం కావాలంటే, అన్నిటికంటే ముఖ్యమైనది చదువు ఒకటే ముఖ్య భూమిక పోషిస్తుందని, కావున ప్రతి ఒక్కరు కూడా చదువుకునే ఆయుధంగా మలుచుకోవాలని, చదువుని మధ్యలో ఆపేసిన విద్యార్థులు ఎవరైనా ఉంటే వారిని తక్షణమే పాఠశాలలో ప్రతి ఒక్కరిని చేర్పించాలని, విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పాలని, సబ్బండా వర్గాలు అభివృద్ధి చెందాలంటే, విద్య,ఉద్యోగ రాజకీయంగా ఎదగాలని పోరాడి సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలాలను ప్రతి ఒక్కరు అందుకోవాలని, అప్పుడే మాదిగ అమరుల ఆశయాలు సాధించిన వారు అవుతారని, తద్వారా దేశం కూడా అభివృద్ధి చెందుతుందని తెలపడం జరిగింది. అందుకే ఈ 40 రోజులకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలపడం జరిగింది.

ముఖ్య కార్యకర్తల సమావేశంలో గరిడేపల్లి మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బరిగల సతీష్, ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, నకిరేకంటి రవి,ఆలంపల్లి శేఖర్, ఎంఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి పవన్, పిట్ట వెంకటేష్,మాచర్ల కనకయ్య, మచ్చ వేణు, మచ్చ ఆదాం, తదితరులుపాల్గొన్నారు.

# కీర్తిశేషులు మాటూరి సత్తమ్మ మరియు కీర్తిశేషులు మాటూరి భారతమ్మ దశదిన కర్మ లో పాల్గొన్న ప్రముఖులు నాయకులు బంధుమిత్రులు.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 27.** . యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాలులో కీర్తిశేషులు మాటూరి సత్తమ్మ దశదినకర్మ వారి కుటుంబ సభ్యులు కలసి నిర్వహించినారు, శ్రీ సాయి ఫంక్షన్ హాల్ లో కీర్తిశేషులు మాటూరి భారతమ్మ దశదినకర్మ బంధుమిత్రులు కుటుంబ సభ్యులు కలసినిర్వహించినారు, ఈ కార్యక్రమానికి, రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్, జిల్లా నాయకులు బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, బందారపు రాములు, మండల నాయకులు,రాచకొండ కృష్ణ,బోల్ల సుదర్శన్ మరియు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు మాటూరి విజయ్, భాస్కర్,వెంకటేష్, విజయ్ కుమార్,రామ్ రాజ్, బోల్ల శ్రీనివాస్, శివ, మాటూరి రాజశేఖర్, మాటూరి వెంకటేశం, మాటూరి కృష్ణ,మరియు అభిమానులు బంధుమిత్రులు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడికి కుటుంబ సభ్యులకు అందజేత

**గిరిజన సింగర్ గుగులోతు నరసింహ**



**సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** దామరచర్ల మండల పరిధిలో ఉన్న జేత్రంతండా గ్రామానికి చెందిన ఆడోతు వెంకటేష్ గత మూడు రోజుల క్రితం తప్పిపోవడం జరిగింది ఆడోతు వెంకటేష్ ఆచూకీ కోసం గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు కలియతిరిగారు అట్టి తరుణంలో గారకుంటతండ గ్రామానికి చెందిన గిరిజన సింగర్ గుగులోతు నరసింహ వెంకటేష్ ను మిర్యాలగూడ పట్టణంలో గాలిస్తూ వెతికి పట్టుకొని వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగింది సింగర్ నరసింహకు వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

## బిజెపి పార్టీలో పలువురు ముఖ్యనాయకులు చేరిక

**బిజెపిసూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి**



**సూర్యాపేట జిల్లా సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చీ. రామచందర్ రావు సమక్షంలో రాష్ట్ర పార్టీ కార్యాలయంలో, బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి అధ్యక్షతన హుజూర్నగర్ నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు మరియు ప్రముఖులు భారతీయ జనతా పార్టీలో చేరారు

ఈ సందర్భంగా ఐఆర్ఎస్ విభాగంలో సేవలందించి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న గరిడే పల్లి మండలం పోనుగోడు నుండి చందా సుధాకర్ రెడ్డి, బారెడ్డి మహేశ్వరి, ఆర్ఎంపీ పిల్లుట్ల లింగయ్య, తదితరులను పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నట్లు నాయకులు తెలిపారు

అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు తో కలిసి ప్రెస్‌మీట్‌లో పాల్గొని పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం జరిగింది

అదేవిధంగా రామ్బాయ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది...బి

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ బాల వెంకటేశ్వర్లు,రమినేని కృష్ణయ్య గారు ఐటీ సెల్ కన్వీనర్ అనంతు గురు వయ్య గౌడ్,నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు..

## మండల కేంద్రంలో -మేడిప్లస్ మెడికల్ షాప్ ను ప్రారంభించిన - ఎమ్మెల్యే కుంభం.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 27.** మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులో బత్తిని పద్మ సత్యనారాయణ నూతనంగా ఏర్పాటు చేసిన మేడిప్లస్ మెడికల్ షాప్ ను భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెడికల్ మందులపై మంచి అవగాహన కలిగిన సత్యనారాయణకి శుభాకాంక్షలు తెలిపారు. వలిగొండ మండల ప్రజలు అనుభవం కలిగిన ఈ మెడికల్ స్టోర్ ను సందర్శించి సరసమైన ధరలకు అవసరమైన మందులు తీసుకోవలసిందిగా సూచించారు. అనంతరం షాప్ యజమాని ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి ఉపసర్పంచ్ మల్గ మాధవి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమానాయక్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పోలేపాక జానకిరాములు నాయకులు గరిసే రవి తుమ్మల యుగేందర్ రెడ్డి చెరుకు శివయ్య గౌడ్ జక్కజంగారెడ్డి తుమ్మల శ్రీనివాస్ మాద శంకర్ గౌడ్ కొండూరు సాయి దైవదినం కొండూరు సాయి కొండూరు భాస్కర్ రాజమల్లు నర్సాపురం, బుడిగె వెంకటేశం చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి వలిగొండ ఎమ్మార్వో దశరథ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర బిజెపి పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డి.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న టేకుల సోమవారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన సమక్షంలో సందర్శించడం జరిగింది మీడియాతో జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వడ్ల కొనుగోలులో జరిగే జాప్యం ఇబ్బందులకు గురించి రైతుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి రైతులకు గన్ని బ్యాగుల కొరత, లారీల కొరత, మిల్లర్లతో వడ్ల తరువు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మాట్లాడినారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చివరి గింజ వరకు ఈ నెలాఖరి వరకు కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు, లేనియెడల మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల ను ముట్టడి చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ బందారపు రాములు కణతాల అశోక్ రెడ్డి, మంద నరసింహ ముదిరాజ్, గంగాపురం లాలయ్య గౌడ్ పదాధిపతులు మందుల నాగరాజు మందడి రంజిత్ రెడ్డి గంగా దారి దయాకర్ బూతు అధ్యక్షులు నారీ లింగస్వామి లింగస్వామి తదితరులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం- మండలఎంపీడీవో సరోజ

**గరేడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** సంఘాల బలోపేతం ద్వారా మహిళలను ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని మండలఎంపీడీవో ఆర్ సరోజ అన్నారు.

మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన యాక్షన్ ప్రణాళికలపై మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వీర కుమారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎం బెనర్జీ మాట్లాడుతూ వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో సంఘాల వెలుపల ఉన్న మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘాల్లో చేర్పించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. అలాగే 15 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలతో ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వృద్ధులు, వికలాంగులను గుర్తించి వారిని కూడా సంఘాల్లో చేర్చి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి రుణాలకు అర్హత కలిగిన సంఘాలను గుర్తించి రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి



బ్యాంకులు, శ్రీనిధి ద్వారా రుణ సదుపాయాలు కల్పించి స్వయం ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సమావేశంలో ఏపీఎం అజయ్ నాయక్, సీసీలు సైదులు, సుజాత, మండల సమాఖ్య కోశాధికారి రజియా, కార్యదర్శి గంగమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు రేవతి, ధరణి, మండల సమాఖ్య అకౌంటెంట్ దుర్గ, కంప్యూటర్ ఆపరేటర్ కవిత, 45 సంఘాల అధ్యక్షురాళ్లు, వివోఏలు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి దరఖాస్తుకు ప్రాధాన్యత ఇస్తూ వెంటనే పరిష్కరించాలి,

- **100 రోజుల పనులు, గ్రామీణ అంతర్గత అభివృద్ధి, సీసీ రోడ్లు,చెక్ డ్యాములు రోడ్ల పనుల్లో వేగం పెంచాలి,**
- **దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల స్వయం ఆర్థిక అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయడం జరుగుతుంది**
- **అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం,**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ,శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**సికె న్యూస్ కొత్తగూడ మండలం (పతినిధి దుర్గం మురళి నేత మే27** కొత్తగూడ మండలం లోని

బుధవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డీఎఫ్ఓ విశాల్ బత్తుల, ఆర్డిఓ క్రిష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లాస్థాయి ఉన్నతాధికారులందరితో కలిసి మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గ పరిధి కొత్తగూడ ఏజెన్సీ ఓటాయి, కొత్తగూడ మండల కేంద్రం లో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు,

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ప్రజా దర్బార్‌లో వచ్చిన

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, అధికారులకు మంత్రి సూచించారు,

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపంచాయతీ సర్పంచులు, సూచించిన సమస్యల పరిష్కారం నిమిత్తం వెంటనే కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు ఆదేశాలు తగ్గ సూచనలు జారీ చేశారు, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత విభాగానికి పంపి అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారు చేసుకున్న సంక్షేమ ఫలాల పథకాల ద్వారా లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు,

దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సుమారు 60 వేల 400 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉంటే ఆర్థిక భరోసా కింద లక్ష రూపాయలు అందించడం జరుగుతుందన్నారు,

గతంలో ఐదు లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో 10 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు,

గ్రామీణ ప్రాంతాలలో 100 రోజుల పనులలో అధికంగా కూలీలు పాల్గొని వేగంగా ఆ పనుల్లో నిమగ్నం కావాలని తద్వారా మీ యొక్క ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు,

రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆత్మ గౌరవం నిమిత్తం మహిళా సమైక్య భవనాలను నిర్మించడం జరుగుతుందని, అందులో భాగంగానే మండల పరిధిలో ఇప్పటికే 40 భవనాల నిర్మాణ శంకుస్థాపనలు చేయడం జరిగిందని, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాలపిట్ట రంగులో చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని ఇప్పుడు చిలకపచ్చ రంగులు అద్భుతంగా చీరలను అందించడం జరుగుతుందన్నారు,

రైతుల పొలాల వద్దకు వెళ్లడం కోసం రహదారుల నిర్మాణం లో ఫారెస్ట్ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు నిర్మించాలని తెలిపారు,

పేదవాడి సొంత ఇంటి నిర్మాణ కలను సహకారం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే జిల్లాకు వచ్చిన కోటాకు అదనంగా మరో రెండు వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,

జిల్లాలోని ఇండ్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్న వారి సౌకర్యార్థం ఒక సంస్థ ద్వారా ఇండ్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,

గ్రామీణ ప్రాంతాలలో కరెంటు సమస్యలను తీర్చడం కోసం ఉపముఖ్యమంత్రి గారి చేత ప్రత్యేకంగా కరెంటు స్తంభాల మంజూరు నిధుల మంజూరు చేయించడం జరిగిందని ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన కరెంటును అందించాలని మంత్రి కోరారు,

ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా ప్రజల సమస్యలను ఓపికగా వింటూ దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యల తీవ్రతను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా దర్బార్‌లో ప్రధానంగా ఇండ్ల స్థలాలు, ఆసరా పెన్షన్లు, భూమి సమస్యలు, రేషన్ కార్డులు, గ్రామాల్లో రోడ్లు, తాగునీరు మరియు ఆరోగ్య సహాయం వంటి పలు అంశాలపై ప్రజలు మంత్రికి వినతి పత్రాలు అందజేశారు. ప్రజల నుండి వచ్చిన కొన్ని దరఖాస్తులను మంత్రి సీతక్క గారు అక్కడికక్కడే పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు బదిలీ చేశారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చట్టపరిధిలో ప్రతి అర్జీని వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజా ప్రభుత్వం. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, పాలనను ప్రజల వద్దకే తీసుకురావాలన్నదే మా సంకల్పం. ప్రతి ఒక్కరి దరఖాస్తును పరిశీలించి, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు, న్యాయం చేకూరేలా చూస్తాం" అని హామీ ఇచ్చారు.

తమ సమస్యలను నేరుగా మంత్రి గారికి చెప్పుకునే అవకాశం కల్పించడంపై, అలాగే మంత్రి సీతక్క చూపిన చొరవ మరియు ఆప్యాయతపై ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి గారు ప్రత్యేక చొరవతో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత సేవ చేయాలనే మంచి ఉద్దేశంతో నిర్వహించడం జరిగిందని ఈ ప్రజా దర్బారు ద్వారా వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించి వారికి న్యాయం చేయడం కోసం జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు,

ప్రతి అంశాన్ని అతి ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు,

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలో ప్రైవేటు సంస్థతో ఒప్పందం చేసుకొని లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించి ఇచ్చుట కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు,

గ్రామీణ ప్రాంతాలలో చెక్ డ్యాములు రోడ్లు కరెంటు లైట్లు, తదితర అంతర్గత అభివృద్ధి పనుల పై ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగుతామని మంత్రి గారికి తెలిపారు,

అనంతరం కొత్తగూడ మండల పరిధిలో ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నా పిల్లలను మంత్రి సన్మానించారు,

ఈరోజు నిర్వహించిన ప్రజా దర్బార్ లో

ఓటాయి గ్రామంలో (167), కొత్తగూడ రైతు వేదికలో (142) మొత్తం (309) దరఖాస్తులు వచ్చాయని, అట్టి దరఖాస్తుల పరిష్కారానికి జిల్లా కేంద్రంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి అన్ని సంబంధిత విభాగానికి పంపి పరిష్కారం తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు,

ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో మునవర్ బేగ్, అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్న మండవ గ్రామంలో ముగ్గురు లబ్దిదారులకు సీఎం ఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన జవీ=ఖీ చెక్కులను లిచిన్న మండవ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు లబ్దిదారులకు పంపిణీ చేశారు. మొత్తం లి?60,500 విలువైన 3 చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు జవీ=ఖీ ద్వారా ప్రభుత్వం కొంత ఉపశమనం కల్పిస్తోందని తెలిపారు.

లబ్దిదారుల వివరాలు:

పర్చగాని పూజిత -- ?10,500లి

డోకుపర్తి సురేష్ -- ?27,500

మోర్ల వెంకటేశ్వర్లు -- ?22,500లి

మొత్తం విలువ: ?60,500

ఈ కార్యక్రమంలో చింతకాని మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆత్మకూరి రవికుమార్, గ్రామ ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, వార్డ్ మెంబర్లు గుండ్ల అనిల్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్చగాని సీతయ్య,గ్రామస్తులు-బండి శ్రీనివాసరావు, తంగిరాల నరసింహారావు, పర్చగాని బుల్లి వెంకయ్య, మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం ఎన్నికల నామినేషన్ల స్వీకరణ.

**ఎన్నికల అధికారి కోర్ర సురేష్.**



**సీ కే న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు మే 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న వెల్వర్తి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఎన్నికల అధికారి కోర్ర సురేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మే 25 నుండి 28 వరకు ఉ.11 గంటల నుండి 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ,మే 29న పరిశీలన మే 30న ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు 9 మంది నామినేషన్లు మంగళవారం వేశారు వేసిన వారిలో చెవ్వ చిన్న వెంకటేశం చెవ్వ చిన్నయ్య మారబోయిన బిక్షపతి దొడ్డ వెంకటేశం చేవ్వ రాజు చెవ్వ దుర్గమ్మ బోల్లబోయిన యాదమ్మ పిట్టల గణేష్ నిమ్మల శ్రీను నామినేషన్లు వేశారని తెలిపారు.

# సామినేని రామారావు హంతకులను అరెస్టు చేయాలని..




- ముఖ్యమంత్రిని కలిస్తే కాంగ్రెస్ నాయకులకు ఉలిక్కిపాటు ఎందుకు
- అధికారం, పోలీస్ యంత్రాంగం మీ చేతిలోనే ఉంది...
- హంతకులు ఎవరో ఎందుకు తేల్చడం లేదు
- ఏడు నెలల తర్వాత కాంగ్రెస్ నాయకులు సీపీని కలవటం హాస్యాస్పదం
- పాలిగ్రాఫ్ టెస్ట్ ద్వారా దేశంలో నిందితులను ఎప్పుడు పట్టుకోలేదు
- కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో పాలిగ్రాఫ్ టెస్ట్ లో వాస్తవాలు వస్తాయా ?
- పోలీసుల అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏమైపోయింది
- సిపిఎం మడిపల్లి డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర నాయకులు, పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావును హత్య చేసిన హంతకులను అరెస్టు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తాము కలిస్తే కాంగ్రెస్ నాయకులకు ఉలిక్కిపాటు ఎందుకని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రశ్నించారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామినేని రామారావు హత్య జరిగి ఏడు నెలలు అవుతుందన్నారు. తమ పార్టీ ముఖ్యమంత్రిని కలిసి సామినేని రామారావుని హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలని తాము కోరాము తప్ప, కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని తాము కోరలేదు అన్నారు. అలాంటప్పుడు కాంగ్రెస్ నాయకులు ఖమ్మం సీపీని కలిసి సామినేని రామారావుని హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలని వినతిపత్రం ఇవ్వటంలో ఉద్దేశం, ఆంతర్యం ఏమిటో అర్థమవుతుందన్నారు. ఏడు నెలలుగా సామినేని రామారావు హంతకులను అరెస్టు చేయకుండా అడ్డుకుంది కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం అవుతుందన్నారు. మేము ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంలో కాంగ్రెస్ నాయకులు హత్య చేశారని చెప్పలేదని, రామారావు ను హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలని మాత్రమే కోరామని తెలిపారు. రామారావు హత్య జరిగి ఏడు నెలలు అవుతుందని, నేటి వరకు ఎందుకు నిందితులను అరెస్టు చేయలేదు, దీని వెనక ఎవరు ఉన్నారో, ఎవరు అడ్డుకుంటున్నారో అర్థమవుతుందన్నారు. పోలీస్ వ్యవస్థలో అనేక పెద్ద పెద్ద సంఘటనలు, దోపిడీలు, హత్యలు జరిగిన 24 గంటలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను, హంతకులను పట్టుకుంటున్న పోలీసులు ఏడు నెలల నుంచి రామారావు నిందితులను ఎందుకు పట్టుకోవటం లేదో, దీని వెనుక ఎవరు ఉన్నారో పోలీసులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రామారావు హంతకులను అరెస్టు చేయడంలో పోలీసులు, కాంగ్రెస్ కుమ్మక్కు అయిందని ఆయన ఆరోపించారు. అందువల్లే సామినేని రామారావుని హత్య చేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేయటం లేదని ఆయన ఆరోపించారు. సామినేని రామారావు హత్యలో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంతమంది రామారావు కుటుంబం పై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అధికారం, పోలీస్ యంత్రాంగం కాంగ్రెస్ చేతుల్లోనే ఉందని, సామినేని రామారావు కుటుంబం పై ఆరోపణలు చేయటం కాదని, వెంటనే నిష్పక్షపాతంగా విచారణ చేసి వాస్తవాలను బయటకు ఎందుకు తీయటం లేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రం వెళ్లి పాలిగ్రాఫ్ టెస్ట్ చేయించుకొని తాము నీతిమంతులమని కాంగ్రెస్ నాయకులు ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాలిగ్రాఫ్ టెస్ట్ ద్వారా దేశంలో నిందితులను, హంతకులను పట్టుకున్న చరిత్ర దేశంలో ఎక్కడా లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాము కోరిన విధంగా సీట్ వేస్తే నిందితుల పట్టుబడతారని, తాము జైలుకు వెళ్లాల్సి వస్తుందని, అందుకే ఏడు నెలలగా స్పందించని కాంగ్రెస్ నాయకులు ఏడు నెలల అనంతరం సిపిని కలిసి వినతి పత్రం ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమకు తామే నీతిమంతులమని కాంగ్రెస్ నాయకులు కితాబులు ఇచ్చుకోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నియోజకవర్గంలో శవ రాజకీయాలు చేసేది కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. చింతకాని మండల పరిధిలోని పందిళ్ళపల్లి, పాతర్లపాడు, బోనకల్ మండలంలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో సిపిఎం నాయకులను హత్య చేసింది కాంగ్రెస్ కాదా అని ఆయన ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరించిన డా:అనిల్ నాయక్



:నర్సంపేట సి కె న్యూస్ ప్రతినిధి:వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను "టీఆర్ఎస్" బాధ్యులు డాక్టర్ బోడ అనిల్ కుమార్;వరంగల్ జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు రావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆవిర్భావం నుండి తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన తమ పార్టీకి ఆదరణ లభిస్తుంది అని అన్నారు. అనతి కాలంలోనే టీఆర్ఎస్ పార్టీ నేత కల్వకుంట్ల కవితమ్మ సారధ్యంలో లక్షలాదిమంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జెండా పండగ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వెళ్లి టీఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కవితమ్మ నాయకత్వంలో కోట్లాదిమంది పార్టీ సభ్యత్వం తీసుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి అన్నారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో భారీగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచి కవితమ్మ సీఎం అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి అన్నారు. పాంచ జన్యం పథకాల గురించి మాట్లాడుతూ ఉచిత విద్య వైద్యం ఉపాధి వ్యవసాయం సామాజిక తెలంగాణ దిశగా తెలంగాణ రక్షణ సేన క్షేత్రస్థాయిలో ముందుకు వెళ్లి అధికార పీఠాన్ని తగ్గించుకునే విధంగా కవిత ప్రణాళిక ఉంటుందని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రక్షణ సేన పార్టీకి మద్దతుగా నిలవాలని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు నిశాంత్ రాహుల్, వంశీ, బన్నీ, వినోద్ జ్ఞానదీప్, వెంకటేష్, సురేష్, డా. వీరు, మహేందర్ కిరణ్ అభిలాష్ బిచ్చ గణేష్ ,మధు నరసింహ, చందు ,ఓంకార్, కిరణ్ కుమార్ మహిళ నాయకులు శాంతి, ఈరమ్మ,ఐశ్వర్య,కుమారి, దీప్తి తదితరులు పాల్గొన్నారు

# దుండిగల్ మండలంలో చెరువులు, కుంటల కబ్జాపై అధికారులకు ఫిర్యాదు....

కుత్బుల్లాపూర్ సి కె న్యూస్ ప్రతినిధి:దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోని బహదూర్ పల్లి 294 డివిజన్ లోని సందెయ్యకుంట, బాబా ఖాన్ చెరువు, పీర్జాది కుంట, నేరెళ్ల కుంటలను కొందరు ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దీనిపై గ్రామ ప్రజల తరఫున ఏ.ఆర్.సాదు యాదవ్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ జల వనరులు కుదించుకుపోయి భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని, వెంటనే అక్రమ కట్టడాలు తొలగించి కుంటలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పరిరక్షించాలని రెవెన్యూ ఇరిగేషన్ అధికారులను వారు కోరారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటేనే జల వనరులు కాపాడబడతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి: డీసీపీ బి. అనురాధ (ఐపీఎస్)..



రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ సి కె న్యూస్ ప్రతినిధి :మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ జోన్ డీసీపీ బి. అనురాధ (ఐపీఎస్) ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాల సిబ్బందితో మాట్లాడి, వారి పనితీరు గురించి ఆరా తీశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు, పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగేందుకు అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే దిశగా అధికారులు కట్టుబడి పనిచేయాలని డీసీపీ సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ములుగు నియోజకవర్గ దీ=హా పార్టీ ఇంచార్జి మాజీ జెడ్పీ చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి గారు



సికె న్యూస్ గంగారం మండలం (ప్రతినిధి దుర్గం మురళి నేత మే28 మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల గ్రామానికి చెందిన పెనక నారాయణ సమ్మక్క కుమారుడు నూతన వధూవరులైన పెనక సందీప్ వెడ్స్ నిరోషా లని అక్షింతలు వేసి ఆశీర్వదించిన ములుగు నియోజకవర్గ దీ=హా పార్టీ ఇంచార్జీ శ్రీమతి బడే నాగజ్యోతి జగదీష్ గారు ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు ఇర్ప సూరయ్య మాజీ సర్పంచ్ గోగ్గల లక్ష్మయ్య తిరుమలగండి సర్పంచ్ తాటి కృష్ణారావు పొనుగోళ్ళ సర్పంచ్ ఇర్ప సుధాకర్ సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య వెంకన్న (లోడి) దుర్గం నారాయణ ఈసం నరేష్ ఇర్ప రఘుపతి మహిళా నాయకురాలు ఈసం రమ ఈసం రామారావు మహేష్ గ్రామ దీ=హా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బారి వర్షానికి తడిసి ముద్దైన ధాన్యం, రైతన్న కన్నీరు మున్నీరు



మే 28 ( సీ కే న్యూస్ ) చేగుంట / చేగుంట మండల్, అన్ని గ్రామాలలో మంగళవారం, రాత్రి కురిసిన అకాల వర్షంతో రైతులను నిలువునా ముంచేసింది. మండల పరిధిలోని పలు సొసైటీ, ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో రైతులు అమ్మకానికి ఉంచిన వరి ధాన్యం రాశులు రాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు ప్రక్రియ పూర్తి కాకపోవడమే ఈ నష్టానికి కారణమని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

?కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలను సరైన సమయంలో పంపించకపోవడం, మరోవైపు రైస్ మిల్లర్లు ధాన్యం దింపుకోవడంలో తీవ్ర జాప్యం చేయడం వల్లే కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయని రైతులు మండిపడ్డారు. ఎంతో కష్టపడి పండించిన పంట కళ్లముందే తడిసిపోవడంతో పెట్టుబడి కూడా దక్కే పరిస్థితి లేదని కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు (కోతలు) లేకుండా, మద్దతు ధరకే కొనుగోలు చేసి తక్షణమే లారీల ద్వారా మిల్లులకు తరలించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల్ ముస్లిం సోదరులకు, బక్రీద్ శుభాకాంక్షలు

- అల్లా ఆశీస్సులు మండల ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి,
- చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగల్ రావు



మే 27 (సీ కే న్యూస్) చేగుంట :రాష్ట్ర మైనార్టీ సోదరి సోదరులకు చేగుంట మండల్ మైనార్టీ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు, తెలిపిన చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు, వారు మాట్లాడుతూ త్యాగానికి నిదర్శనం: స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని వ్యాపింపచేసే ఈ బక్రీద్ పండుగ మీకు, మీ కుటుంబాలకు సుఖసంతోషాలను చేకూర్చాలని ఆశిస్తున్నాను. అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు!అల్లాహ్ ఆశీస్సులు: ఈ పవిత్రమైన బక్రీద్ పండుగ రోజున అల్లాహ్ అనుగ్రహం మీపై ఎల్లప్పుడూ ఉండాలని, మీ కలలన్నీ నెరవేరాలని ప్రార్థిస్తున్నాను. మీకు మీ కుటుంబ సభ్యులకు ఈద్ ముబారక్ శాంతి - సంతోషాలు: ఈద్ అల్-అధా పవిత్ర సందర్భం మీ జీవితంలో అపారమైన ఆనందాన్ని, ప్రశాంతతను మరియు సానుకూలతను తీసుకురావాలని కోరుకుంటున్నాను. భక్తి, విశ్వాసం: దేవునిపై నమ్మకం, విధేయతలకు స్ఫూర్తినిచ్చే ఈ బక్రీద్ పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతూ, ప్రేమ -అనురాగాలు: త్యాగం, గుణాలను పెంపొందించే ఈ పండుగ మీ ఇంట సిరిసంపదలు నింపాలని వారు కోరారు,



# ఇరుముడి రిలీజ్‌పై అప్‌డేట్

మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఈ ఏడాది విడుదలై డీసెంట్ రన్‌ని చూసింది. కానీ తన రేంజ్ హిట్‌గా అయితే నిలవలేదు. ఇక దీని తర్వాత రవితేజ చేస్తున్న సినిమా 'ఇరుముడి'కి మాత్రం సాలిడ్ బజ్ నెలకొంది. అనౌన్సమెంట్ నుంచే మంచి పాజిటివ్ వైబ్స్ సొంతం చేసుకున్న చిత్రంని దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తుండగా ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా పూర్తవుతుంది. అయితే ఈ చిత్రం రిలీజ్‌కి సంబంధించి లేటెస్ట్ బజ్ ఒకటి వినిపిస్తుంది. దీని ప్రకారం మేకర్స్ ఆగష్టు నెలలో సినిమాని విడుదల చేయాలని చూస్తున్నట్టుగా టాక్. అప్పటికి సినిమా పనులన్నీ పూర్తయ్యిపోయి కంటెంట్ రెడీ అవ్వొచ్చట. సో దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా రీసెంట్ బంగారు పల్లకి సాంగ్ రీమిక్స్ షూట్‌ని కూడా పూర్తి చేసినట్టు సమాచారం. ఇక అలాగే ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.




## ధురంధర్ ప్రొడక్షన్ డిజైనర్‌పై లైంగిక వేధింపుల కేసు

ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్'. తాజాగా ఈ చిత్రానికి వర్క్ చేసిన ప్రొడక్షన్ డిజైనర్ సైనీ జోహ్రీపై లైంగిక వేధింపుల ఆరోపణలతో పోలీసులు కేసు నమోదు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రాజెక్టులో అసిస్టెంట్ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేసిన ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చండీగఢ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గతేడాది సెప్టెంబర్ 10న సినిమాకు సంబంధించిన చర్చల కోసం సైనీ తనను చండీగడ్‌లోని ఒక హోటల్‌కు రావాలని కోరినట్టు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్కడికి వెళ్లాక అసభ్యకరంగా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు. తాను అనారోగ్యానికి గురైనప్పటికీ, అక్కడి నుండి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే కెరీర్ దెబ్బతింటుందని నిందితుడు బెదిరించినట్టు ఆమె ఫిర్యాదులో వివరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## 'మీరు గర్వపడేలా చేస్తా'

కోలీవుడ్ నటుడు శివ కార్తికేయన్ 'సెయాన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కమల్ హాసన్ సొంత నిర్మాణసంస్థపై ఈ సినిమా రానుంది. ఇందులో హీరోయిన్‌గా నటిస్తోన్న భాగ్యశ్రీ బోర్సే తాజాగా కమల్‌ను కలిశారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. "డియర్ కమల్ హాసన్ సర్.. చిన్నప్పటినుంచి మిమ్మల్ని చూస్తూ పెరిగాను. ఇప్పుడు ఆ చిన్న అమ్మాయి మీ సినిమాలో నటిస్తోంది. మీరు నా తలపై చేయి వేసి ఆశీర్వదించిన క్షణాలను వర్ణించడానికి మాటలు సరిపోవు. మీరు గర్వపడేలా చేస్తానని ప్రామిస్ చేస్తున్నా" అని భాగ్యశ్రీ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫోటో, ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అమరన్' విజయం తర్వాత శివకార్తికేయన్.. కమల్హాసన్ సొంత నిర్మాణసంస్థలో చేస్తున్న రెండో చిత్రమిది. శివకుమార్ మురుగేశన్ తెరకెక్కిస్తున్నారు. "ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా. కుటుంబ ప్రేక్షకుల్ని అలరించే భావోద్వేగాలు, మాస్ యాక్షన్, వినోదాన్ని మిళితం చేసుకుని ఉంటుంది" అని టీమ్ తెలిపింది. ఈ సినిమా అక్టోబరులో థియేటర్లలోకి రానుంది.



## అది చెప్పడానికి భయపడను

ప్రస్తుతం ఇండస్ట్రీ చాలా క్లిష్టపరిస్థితుల్లో ఉందని నిర్మాత దిల్ రాజు తెలిపారు. తాను ఈ మాట చెప్పడానికి భయపడనన్నారు. 'సమ్మర్ హాలీడేస్' సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌కు దిల్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్త వాళ్లతో సినిమా చేస్తే విజయం వస్తుందని తాను నమ్ముతానంటూ.. సమ్మర్ హాలీడేస్ మంచి హిట్ కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "ఇండస్ట్రీ ప్రస్తుతం చాలా కష్టకాలంలో ఉందని చెప్పడానికి చాలా మంది భయపడతారు. నేను ఈ విషయాన్ని ధైర్యంగా చెప్పగలను. ప్రేక్షకులను థియేటర్లకు తీసుకురావడమే మనందరికీ ఇప్పుడు సవాల్. సమ్మర్ హాలీడేస్‌లాంటి సినిమాలు తీసి ఆడియన్స్‌ను థియేటర్‌కు తీసుకురండి. అప్పుడు ఆటోమేటిక్‌గా మంచి సినిమాలు నిలబడతాయి. చిన్న సినిమాలతో డైరెక్టర్లు అందరూ మంచి పేరు తెచ్చుకుంటున్నారు. కొత్త దర్శకులందరూ మంచి చిత్రాలు తీసి ఇండస్ట్రీని నిలబెట్టండి. చిన్న సినిమాలు ఎంత విజయం సాధిస్తే ఇండస్ట్రీ అంత బాగుంటుంది" అని అన్నారు. "చాలా రోజుల తర్వాత ఒక ఈవెంట్ ఇంత సంతోషంగా జరగడం చూస్తున్నాను. ఈ విషయంలో నిర్మాతలను అభినందించాలి. ఎందుకంటే ఈ మధ్యకాలంలో ఏ ఈవెంట్ కూడా ఇంత అద్భుతంగా జరగలేదు. థియేటర్లలో కూడా సందడి కనిపించడం లేదు. ఈ 'సమ్మర్ హాలీడేస్'తో థియేటర్‌లో సందడి నెలకొనాలని కోరుకుంటున్నా" అని దిల్ రాజు తెలిపారు.



## ఎల్లమ్మ ప్రాజెక్టులోకి మమితా?

టాలీవుడ్ పాపులర్ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హీరోగా చేస్తున్న లేటెస్ట్ చిత్రమే 'ఎల్లమ్మ'. దర్శకుడు వేణు యెల్దండి తెరకెక్కిస్తున్న మరో ఎమోషనల్ కథా చిత్రం ఇది. మంచి అంచనాలు దీనిపై నెలకొన్నాయి. అయితే ఎల్లమ్మ సినిమా విషయంలో మొదటినుంచీ హీరో, ఫీమేల్ లీడ్ విషయంలో చాలా తతంగం నడుస్తూ వస్తుంది. మొదట ఓ హీరోతో అనుకోని తర్వాత ఇంకొకరు ఆ తర్వాత ఫైనల్‌గా దేవిశ్రీ ప్రసాద్ హీరోగా చేయడం వరకు వస్తే హీరోయిన్‌గా కూడా మొదటిగా నాచురల్ బ్యూటీ సాయిపల్లవి పేరు వినిపిస్తే తర్వాత స్టార్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ పేరు వచ్చింది. కానీ లేటెస్ట్‌గా కొత్త హీరోయిన్ పేరు ఇప్పుడు వినిపిస్తుంది. దళపతి విజయ్ జననాయగన్ ఆఖరి సినిమాలో కీలక పాత్ర పోషించిన మలయాళం బ్యూటీ మమితా బైజు ఈ సినిమాలో ఫీమేల్ లీడ్‌లో లాక్ అయినట్టు కొత్త ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే చాలామందికి ఇలాంటి విలేజ్ డ్రామాలో మమితా సెట్ అవుతుందా? అనే డౌట్స్ కూడా రావచ్చు. కానీ రీసెంట్‌గా ధనుష్‌తో 'కర' సినిమాలో ఆమెని చూస్తే ఇలాంటి రోల్స్‌ని కూడా ప్రేమలు, డ్యూడ్ బ్యూటీ అవలీలగా చేయగలదని అర్థమవుతుంది. మరి ఈ టాక్‌లో ఎంతవరకు నిజం ఉంది అనేది అధికారిక క్లారిటీ వస్తేనే తెలుస్తుంది.

## జపాన్ ఫ్యాన్స్‌కు పెద్ది షాక్

రామ్‌చరణ్, బుచ్చిబాబు సానా కాంబోలో తెరకెక్కిన పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్న జపాన్ అభిమానులకు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. మొదట్లో చిత్రబృందం పెద్ది సినిమాను భారతదేశంతోపాటు జపాన్‌లో కూడా అదేరోజున విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో ఆర్ఆర్ఆర్ సినిమా జపాన్‌లో భారీ విజయం సాధించడంతో అక్కడ రామ్‌చరణ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ సినిమా ద్వారా ఆయన నటనకు జపాన్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. దీంతో పెద్ది సినిమాను కూడా జపాన్‌లో ఒకేసారి విడుదల చేస్తే మంచి స్పందన వస్తుందని నిర్మాతలు భావించినట్టు తెలుస్తోంది. జపాన్ అభిమానులు కూడా ఈ వార్తతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అయితే విడుదలకు కొద్ది రోజుల ముందు చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొన్ని అనివార్య కారణాల వల్ల జపాన్‌లో పెద్ది సేమ్ డే రిలీజ్‌ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో జూన్ 4న సినిమా అక్కడ విడుదల కానట్టైంది.ఈ వార్తతో జపాన్‌లోని రామ్‌చరణ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. అలాగే అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.





## ఫ్లాప్ వస్తే.. తల్లడిల్లిపోతా

కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు ఉన్నప్పటికీ, ఒక సినిమా ఆశించిన ఫలితమివ్వకపోతే తల్లడిల్లిపోతానంటున్నాడు ఆమిర్‌ఖాన్. తన సినిమాల పరాజయాలను చాలా వ్యక్తిగతంగా తీసుకుంటారట. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమిర్ ఖాన్, సినిమా అనేది తనకు కేవలం ప్రాజెక్ట్ మాత్రమే కాదని, అది తన జీవితంలో భాగమన్నారు. ప్రేక్షకుల కోసమే తాము సినిమాలు చేస్తామని, వారు సమయం, డబ్బు ఖర్చు చేసి థియేటర్లకు వస్తారని పేర్కొన్నారు. అలాంటి సమయంలో సినిమా వారికి నచ్చకపోతే, దానిని ప్రేక్షకుల తప్పుగా కాకుండా తమ వైఫల్యంగా భావిస్తానని చెప్పారు. సినిమా ఫ్లాప్ అయితే తనకు తీవ్ర బాధ కలుగుతుందని, కొన్ని సందర్భాల్లో రెండునుంచి మూడు నెలల వరకు మానసికంగా కుంగిపోతానని వెల్లడించారు. "ఒక సినిమా నాకు పిల్లలాంటిది. దానిని ప్రేక్షకులు తిరస్కరిస్తే అది నాకు ఎంతో బాధ కలిగిస్తుంది" అని ఆయన తెలిపారు. అలాగే ఆ బాధనుంచి బయటపడేందుకు సమయం అవసరమవుతుందని చెప్పారు. ఆ భావోద్వేగాలను అంగీకరించి, వాటిని బయటపెట్టిన తర్వాతే మళ్లీ కొత్త ప్రయాణం ప్రారంభించగలుగుతానని వివరించారు. సినిమా నిర్మాణ ప్రక్రియ గురించి కూడా ఆమిర్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కొన్ని సందర్భాల్లో షూటింగ్ దశలోనే సినిమా ప్రేక్షకులకు పూర్తిగా కనెక్ట్ కాకపోవచ్చనే భావన కలిగిందని తెలిపారు. ఫస్ట్ కట్ చూసినప్పుడు తనను తాను మోసం చేసుకోనని, నచ్చకపోతే ఎక్కడో లోపం ఉందని అర్థం చేసుకుంటానన్నారు.